విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

బుధవారం 13 డిసెంబర్ 2023 8పేజీలు



# వైసీపీలో అసంతృప్తి టీ కప్పులో తుఫాన్ లాంటిది

## - మంత్రి గుడివాడ అమర్నాథ్

**విశాలాంధ్ర - తిరుమల :** ప్రస్తుతం వైయస్సార్ పార్టీలో అసంతృప్తి టీ కప్పులో తుఫాన్ లాంటిదని.. త్వరలో సర్దుకుంటాయని రాష్ట్రమంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. మంగళవారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శనంలో తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శించుకున్న ఆయన ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడారు. ఈనెల15వ తేదిన జరిగే క్యాబినెట్ సమావేశంలో ప్రజల సంక్షేమానికి సంభందించి పలు కీలక నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొన్నారు. రానున్న నూతన ఏడాదిలో జనవరి 15వ తేది నుంచి రూ.3 వేల పింఛను అందిస్తామన్నారు.గడప గడపకు కార్యక్రమం మొదలైనప్పటి నుంచే పనీతీరు బాగోలేని వారిని సరిచేసుకోవాలి సియం జగన్ సూచించారు.ప్రజల సంక్షేమం కోసం కొంత మందిని మార్చక తప్పని పరిస్థితి వచ్చిందన్నారు. సియం జగన్ ని మరోసారి ముఖ్యమంత్రిని చేయడానికి అందరం కృషి చేస్తామన్నారు. అంతకుముందు శ్రీవారి దర్శనార్థం ఆలయం వద్దకు చేరుకున్న ఆయనకు టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయక మండపంలో స్వామి వారి తీర్థప్రసాదాలు, టీటీడీ డైరీ క్యాలెండర్ ను అందరు చేశారు.

## ఫారమ్ 7 తప్పని తేలితే

# క్రిమినల్ కేసులు తప్పవు : కలెక్టర్

**విశాలాంధ్ర-తిరుపతి:** ఓటు తొలగింపు కోసం తప్పుడు సమాచారంతో ఫారం -7 అందించిన వారిపై క్రిమినల్ చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ ఎస్ ఆర్ - 2024 పై చేపడుతున్న చర్యలు జిల్లా కలెక్టర్ వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తప్పుగా ఫారమ్ -7 ఓటు తొలగింపుకు ఆన్ ద్వారా దరఖాస్తు చేస్తే ఎన్నికల కమిషన్ ఆదేశాలమేరకు 31 ఆర్ పి యాక్ట్ మేరకు క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని, ఎ మొబైల్ / కంప్యూటర్ నుండి తప్పుడు దరఖాస్తు సమర్పించారో ఐ పి అడ్రస్ ఆధారంగా గుర్తించి వారిపై చర్యలు తీసుకోవడానికి పోలిస్ వ్యవస్థ సిద్దంగా వుందని అన్నారు. ఫారమ్ -7 క్షేత్ర స్థాయి పరిశీలనలో తప్పుగా తేలిన వాటిని సంబంధిత ఆర్. ఓ. లు వెంటనే పోలిస్ శాఖకు అప్పగించాలని సూచించారు. ఈ నెల 9 నాటికి అన్నిరకాల దరఖాస్తులు 4,11,164 అందాయని 2,348 మాత్రమే పరిశీలించాల్సి వుందని పైనల్ రోల్ ప్రకటన సమయానికి పూర్తిచేస్తామని సూచించారు. ఫారం- 6 -1477, ఫారం -7 -246 , ఫారం -8 , 607 మాత్రమే క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సి ఉందని వివరించారు. నియోజకవర్గస్థాయిలో జరిగే రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో

2లో

# అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలి

## ------ అంగన్వాడి కార్మికుల సమ్మెకు సీపీఐనారాయణ మద్దతు ------

**విశాలాంధ్ర-తిరుపతి:** రాష్ట్రవ్యాప్తంగా సమస్యల పరిష్కారం కై ఈరోజు నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్లిన అంగన్వాడీ కార్మికుల శిబిరం వద్దకు వెళ్లి మద్దతు ప్రకటించిన సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ తిరుపతిలో పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ -సిఐటియు - ఐ ఎఫ్ టి యు సంఘాల ఆధ్వర్యంలో గల అంగన్వాడీ కార్మికులు ఈరోజు నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్లడం జరిగింది. ఆ శిబిరం వద్దకు వెళ్లి నారాయణ మద్దతు తెలిపి ప్రసంగించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట తప్పని మడమ తిప్పని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో అనేక సభలలో తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే అంగన్వాడీ కార్మికుల జీతం కంటే వెయ్యి రూపాయలు అదనంగా చెల్లిస్తానని మాట చెప్పి హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక నాలుగున్నర సంవత్సరాలు దాటుతున్న నేటికీ కూడా పట్టించుకోకపోవడం చాలా దుర్మార్గమని అంగన్వాడీ కార్మికులు అనేక పర్యాయాలు కలిసేందుకు ప్రయత్నం చేసిన అపాయింట్మెంట్ ఇవ్వని ముఖ్యమంత్రి ఎవరైనా ఒకరు ఈ దేశంలో ఉన్నారు అంటే అది ఒక్క జగన్మోహన్ రెడ్డి మాత్రమే అని ఆయన అన్నారు. అంగన్వాడీ కార్మికులు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని మా సమస్యలు పరిష్కరించాలని అనేక దపాలు ఆందోళనలు చేసినా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోని పరిస్థితుల్లోని నేడు అంగన్వాడీ కార్మికులు సమ్మెలోకి వెళ్ళవలసిన పరిస్థితి వచ్చిందని దీనికి పూర్తిగా జగన్మోహన్రెడ్డి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన అన్నారు. తెలంగాణలో రెండు సార్లు వేతనాలు పెరిగినప్ప టికీ, మరియు కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలోకి వస్తే 18 వేల రూపాయలు అంగన్వాడీలకు ఇస్తామని ప్రకటించింది అయితే ఆంధ్రప్రదేశ్లో అనేక పర్యాయములు అడిగినప్పటికీ వెయ్యి రూపాయలు తప్ప తెలంగాణ మాదిరి వేతనాలు పెంచలేదు .పని భారం విపరీతంగా పెరిగింది. యాప్ల పేరిట ఇబ్బంది పెడుతు న్నారు. సుప్రీంకోర్టు నిర్ణయిం చిన గ్రాట్యుటీని అమలు చేయడం లేదు. మినీసెంటర్లు మెయిన్ సెంటర్లుగా మార్చలేదు.. హెల్పర్ల ప్రమోషన్ ,కనీసం సర్వీసులో ఉండి చనిపోయిన అంగన్వాడీలకు కనీసం మట్టి ఖర్చులు ఇవ్వటం లేదు నాసిరకం ఫోన్లు. అవి పనిచేయవు. ఫోన్ లు పనిచేయక పోయినా పేస్ యాప్ చేయాలని వేధింపులకు గురి చేస్తున్నారు. ఇది న్యాయమా జగన్మోహన్ రెడ్డి అని ఆయన ప్రశ్నించారు అధికారులతో మంత్రు లతో అయ్యే పని కాదని అన్ని యూనియన్ల నాయకులతో వెంటనే ముఖ్యమంత్రి గారు రంగంలోకి దిగి చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో అన్ని రాజకీయ పార్టీలు అంగన్వాడీ కార్మికులకు మద్దతు ప్రకటిస్తాయని తెలంగాణ ఫలితాలు ఆంధ్రాలోకూడా రిపీట్ అవుతాయని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్ర మంలో ఏఐటీ యూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ సిపిఐ నగర కార్య దర్శి విశ్వనాథం ఏఐటీయూసీ జిల్లా ఆఫీస్ బ్యానర్లు చంద్రశేఖర్ రెడ్డి సిహెచ్ శివకుమార్ నాగరాజ మ్మతదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ వర్కర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## ------ ఏఐటియుసి, సిఐటియు నాయకులు డిమాండ్ ------

విశాలాంధ్ర -చిత్తూరు : రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను పరిష్కారం చేయకపోవడంతో అనివార్య పరిస్థితుల్లో సమ్మె చేస్తున్నారని వారి సమస్యల పరిష్కారం చేయాలని మంగళవారం ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు), ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ అసోసియేషన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో చిత్తూరు ప్రాజెక్టు అంగన్వాడీలు కార్యాలయం ఆవం`ణలో సమ్మె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏపి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవాధ్య క్షుడు వాడ గంగరాజు, ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షుడు నాగ రాజన్, ప్రాజెక్టు సిఐటియు యూనియన్ కార్యదర్శి సుజని, ఏఐటీ యూసీ ప్రాజెక్టు కార్యదర్శి కే ప్రభావతి సిఐటియు జిల్లా అధ్య క్షులు శ్రీ చైతన్య, కే సురేంద్ర లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సమ్మెను ఎలా భగ్నం చేయాలని అధికారులతో ఒత్తిడి చేస్తున్నదే తప్ప సమస్యలు ఎలా పరిష్కారం చేద్దామనే ఆలోచనలో లేకపోవడం దుర్మార్గమన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన హక్కులను రాష్ట్ర ప్రభుత్వం అణచివేసే ప్రయత్నం చేయడం సరింది కాదన్నారు. గతంలో అనేక ప్రభుత్వాలు ప్రజా ఉద్యమాలను ఉక్కుపా దంతో మోపిన సందర్భంలో ఆ ప్రభుత్వాలను ఇంటికి పంపించిన చరిత్ర అంగన్వాడీలకు ఉందని ఈ ప్రభుత్వం దానిని మర్చిపోవద్దని హెచ్చరించారు. ప్రభుత్వం అధికారులు ఎన్ని నిర్బంధాలు విధించిన నిరవదిక సమ్మె జరిగి తీరుతుందని దాని ఆపడం ఎవరితరం కాదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిప`క్షంలో ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రం కంటే అదనంగా వేతనాలు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయకపోవడం దుర్మార్గమన్నారు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రకరకాల యాప్ ల పేరుతో అంగన్వాడీలను ఇబ్బందులు గురిచేస్తున్నారు పని భారాన్ని పెంచేసారన్నారు. మినీ సెంటర్ ను మెయిన్ సెంట్రల్ గా మార్చాలని పోరాటాలు చేసి సాధించుకున్న హెల్పర్లను అర్హులైన వారికి ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు అంగన్వాడి సెంటర్లకు సరఫరా చేసి సరుకులు నాణ్యంగా లేకపోవడంతో లబ్ధిదారులు గొడవలు చేస్తున్నారని లబ్ధిదారులు ఆరోగ్యాలు కాపాడే విధంగా నాణ్యమైన సరుకులు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా అంగన్వాడీల సమస్యలను పరిష్కారం చేసే దిశగా ఆలోచించాలని లేనిపక్షంలో గత ప్రభుత్వాలకు

2లో

# ఓటర్ దరఖస్తులు క్రమబద్ధీకరించండి

## - ఓటర్ నమోదు అధికారి హరిత

**విశాలాంధ్ర- తిరుపతి :** ఓటర్ దరఖాస్తులు క్రమబద్దీకరించి, పెండింగ్ క్లైమ్స్ ను క్షుణ్ణంగా పరిశీలించి మరో రెండు రోజుల్లోపు పూర్తి చేయాలని తిరుపతి నియోజకవర్గం ఓటర్ నమోదు అధికారి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం స్టేట్ ఎలక్షన్ కమిషన్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం తిరుపతి నియోజకవర్గం ఓటర్ నమోదు సూపర్ వైజర్లు, అదనపు సూపర్ వైజర్లతో తిరుపతి ఓటింగ్ నమోదు అధికారి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బిల్వోల దగ్గర ఎలాంటి పెండింగులు వుండరాదని, బిల్వోల దగ్గర వున్న ఫారమ్ 6,7,8 క్లైమ్స్ మొత్తం మీ పరిధిలో విచారించి, పూర్తి వివరాలతో కార్యాలయానికి మరో రెండు రోజుల్లోపు సమర్పించాలన్నారు. కొత్తగా నమోదు అయిన ఓటర్ల యొక్క వివరాలు అన్ని ఎన్నికల కమిషన్ నిబంధనల

2లో

## క్రిమినల్ కేసులు తప్పవు

(మొదటి పేజీ తరువాయి) ఆయా నియోజకవర్గానికి సంబంధించిన పూర్తి వివరాలను వారికి అందించాల్సి ఉంటుందని ఆర్ ఓ లను ఆదేశించారు. ఈ సమావేశంలో బిజెపి- పురుషోత్తం నాయుడు, టిడిపి సుధా రెడ్డి, సిపిఐ నాగరాజు, వై ఎస్ ఆర్ సి పి చంద్ర మౌళి,బి ఎస్ పి పార్టీ ప్రతినిధి. నగరపాలక కమిషనర్ హరిత, డిప్యూటీ కలెక్టర్ శ్రీనివా సులు, ఆర్డిఒలు మరియు ఆర్ ఓ లు నిశాంత్ రెడ్డి, కిరణ్ కుమార్, చంద్రముని, తహసి ల్దార్లు శిరీష , డి సెక్షన్ సూపరిన్ టెన్ డెంట్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## అంగన్వాడీ వర్కర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి) పట్టిన గతి పడుతుందని హెచ్చరించారు సమస్యలు పరిష్కారం అయ్యేం తవరకు సమ్మె కొనసాగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు బుజ్జి,అరుణ ,రమాదేవి ,పాటు ఏఐటీయూసీ నాయకులు గోపీనాథ్ మనీ రాసిన చంద్ర రమాదేవి బాలాజీ అంగన్వాడీ వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటర్ దరఖాస్తులు క్రమబద్ధీకరించండి

(మొదటి పేజీ తరువాయి) మేరకు పున్నాయా అని మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పని చేస్తూ, తిరుపతి నియోజకవర్గం ఓటర్ల లిస్టును తప్పులు లేకుండా తయారు చేయాలని తిరుపతి నియోజకవర్గం ఓటర్ నమోదు అధికారి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ సూచించారు. ఈ సమావేశంలో ఓటర్ నమోదు అదనపు అధికారి, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, ఆర్వో సేతుమాధవ్, డిప్యూటీ తాసీల్దార్ జీవన్, సూపర్ వైజర్లు, అదనపు సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

## జీతాలు ఇప్పించు ముక్కంటీశా!

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న రెగ్యులర్, ఒప్పంద ఉద్యోగులు మరియు పెన్షనర్లు తమతమ కుటుంబాలను పోషించుకోవడానికి ఉపయోగపడే తమ శ్రమ ఫలితమైన జీతాలను మరియు పెన్షన్ లను త్వరగా ఇప్పించు ముక్కంటీశా అని శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు వేడుకున్నారు.పొట్ట కూటి కోసం చాలీచాలని జీతాలకు పనిచేస్తున్న చిరుద్యోగులపై దయ చూపాల్సిన గురుతర బాధ్యత పెద్ద ఉద్యోగులపై ఉన్నదని పేర్కొన్నారు.ఎంతో పురాణ ప్రసిద్ధి చెందిన ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నందు వివిధ విభాగాలలో పనిచేస్తున్న సుమారు ఐదు వందల మంది ఒప్పంద ఉద్యోగులు మరియు సెక్యూరిటీ విధులు నిర్వహించే వారికి నెల గడచి పన్నెండు రోజులైనా, ఇప్పటి వరకు జీతం డబ్బులు అందించకపోవడం చాలా దారుణమని ఆరోపించారు.శ్రీకాళ హస్తీశ్వర స్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గారు వెంటనే స్పందించి ఎవరెవ రికి ఇంకనూ వేతనాలు చెల్లించ లేదో వారందరికీ తక్షణమే చెల్లింపు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది వేతన జీవులు జీతాలు సకాలంలో అందక తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురై అనారోగ్య సమస్యల ను ఎదుర్కొంటున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వన్నెకుల క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మిన్నల్ రవి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు కామేష్ యాదవ్, బిసి వెల్ఫేర్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి డా. యం. ఉమేష్ రావు, బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ మళ్ళీ సీఎం కావాలి

**పూజలు చేసిన వైసీపీ మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదా రత్నశ్రీ**

విశాలాంధ్ర - నాయుడుపేట : వైయస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని,ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య రానున్న ఎన్నికల్లో విజయం సాధించాలని కోరుతూ నాయుడుపేట పట్టణంలోని శ్రీ అఖిలాండేశ్వరి సమేత జంబుకేశ్వర ఆలయంలో మంగళవారం వైసిపి మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదా రత్నశ్రీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్తీక మాసం పూర్ణయిన సందర్భంగా లక్ష ఒత్తుల దీపాల వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పలువురు మహిళలకు వస్త్ర దానం చేశారు. ఆమె వెంట నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటికం దీపిక, నాయుడుపేట ఎంపీపీ కోరుకొండ ధనలక్ష్మి, మాజీ ఏఎంసీ చైర్మన్ ఒట్టూరు రాధా కిషోర్ యాదవ్, లాస్యకవిత, సుజాత, బుచ్చిబాబు తదితరులు ఉన్నారు.

## హెచ్.ఐ.వి.ఎయిడ్స్ పై అవగాహన కోసం గోడలు పై సందేశాలు

విశాలాంధ్ర- నాయుడుపేట: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఏ.పి. శాక్స్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ,నివారణ విభాగం సహకారంతో నాయుడుపేట నవజీవన్ సి.సి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నాయుడుపేట పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్,రైల్వేస్టేషన్, విన్నమాల అండర్ బ్రిడ్జి, సంజీవగాంధీ కాలనీ, తుమ్మూరు ప్రాంతాల్లో గోడలపై హెచ్.ఐ.వి/ఎయిడ్స్ మీద ప్రజలకు అవగాహన కల్పించేందుకు సందేశాలను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాలు చేస్తున్నందుకు నవజీవన్ సి.సి సంస్థ సిబ్బంది, యాజమాన్యాని పట్టణ ప్రజలు అభినందించారు.

## మిచౌంగ్ తుఫాన్ కి కొట్టుకుపోయిన కల్వర్టు

**పునరుద్ధరించని ఆర్ అండ్ బి అధికారులు**

**మల్లాం,దుగరాజపట్నం మధ్య రాకపోకలు నిలిచిన వైనం**

**అవస్థలు పడుతున్న తీర ప్రాంత గ్రామస్తులు**

**కన్నెత్తి చూడని అధికారులు,నాయకులు**

విశాలాంధ్ర - వాకాడు : మిచౌంగ్ తుఫాన్ జిల్లాని అతలాకుతలం చేసిన సంగతి అందరికీ తెలిసిన విషయమే ఆ తుఫాన్ కి కల్వర్టు కొట్టుకుపోయి రాకపోకల నిలిచిపోయి వారం అవుతున్న అటువైపు కన్నెత్తి చూడని అధికారులు.మండల పరిధిలోని దుగరాజపట్నం నుండి మల్లాం వెళ్లే మార్గం మధ్యలోనీ ముక్కిడి పాలెం రోడ్డు జంక్షన్ వద్ద 4,5 తారీకులలో మిచౌంగ్ తుఫాను వలన కురిసిన భారీ వర్షాలకు వరద ఉద్రిక్తతకి దుగ్గరాజపట్నం నుండి మల్లాం రోడ్డు మార్గంలో ఉండే కల్వర్టు కొట్టుకుపోయింది తింతో దుగ్గరాజపట్నం మల్లాం మధ్య రాకపోకలు నిలిచిపోయాయి దుగ్గరాజపట్నం నుండి మల్లాం వెళ్ళాలన్న మల్లాం నుండి దుగురాజ పట్నం వెళ్ళాలన్న వేరొక మార్గం లేనందున పాఠశాలలకు,కాలేజీలకు వెళ్లే విద్యార్థులు,వ్యాపారస్తులు,ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు.స్థానికులు తెలిపిన వివరాలు మేరకు వర్షం ఆగినది మొదలుకొని తాము ఈ ప్రాంతంలో చేపలు,రొయ్యలు వేటసాగించి కుటుంబాలను పోషించుకునేందుకు బయట ప్రాంతాలకు వెళ్లి వాటిని అమ్ముకుంటామని వర్షాలకు దుగరాజపట్నం వెళ్లే వంతెన కూలిపోయి తాము ఎటు వెళ్లలేక కష్టాలు పడుతున్నామని కుటుంబాలను పోషించుకోవడం కష్టతరంగా మారిందని తమ పిల్లలు చదువుకునేందుకు ప్రతిరోజు సుమారు 70 మంది విద్యార్థులు దుగరాజపట్నం ప్రాంతం నుండి మల్లాం లోని ప్రభుత్వ పాఠశాలకు,ప్రైవేటు కళాశాలకి ఆర్టీసీ బస్సులో వెళ్లి సాయంత్రం వరకు చదువుకొని తిరిగి వచ్చే వారిని ఈ బ్రిడ్జి కూలిపోవడంతో పిల్లల పాఠశాలకు వెళ్లేందుకు దారి లేక వారం రోజులుగా ఇంటి వద్దనే ఉండిపోయారని వాకాడు మీదగా తిరుమూరు మార్గంలో వెళ్లి చదువుకుని రావాలంటే ఒక్కొక్క విద్యార్థికి రోజుకి 120 రూపాయలు వరకు ఆటోకి చార్జీ అవుతుందని ప్రతిరోజు అంత డబ్బు పెట్టి చదివించుకునే స్తోమత తమకు లేదని తమను దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని దుగరాజపట్నం,మల్లాం మార్గం మధ్య ఉన్న కల్వర్టును ఏర్పాటు చేసి రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**సంక్షేమం అభివృద్ధిపై విస్తృత ప్రచారం కల్పించడంలో**

## సోషల్ మీడియా ప్రధాన భూమిక పోషించాలి

**సోషల్ మీడియా ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం**

విశాలాంధ్ర- సత్యవేడు:రాష్ట్రంలో గత నాలుగున్నర ఏళ్లుగా అమలు జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధిపై విస్తృతంగా ప్రచారం కల్పించ డంలో వైయస్సార్ సోషల్ మీడియా ప్రధాని భూమిక పోషించాల్సి ఉన్నట్లు సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చెప్పారు.మంగళవారం స్థానిక బేరిశెట్టి కల్యాణ మండపంలో వైయస్సార్ పార్టీ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు బాలిశెట్టి కిషోర్ అధ్యక్షతన నియోజకవర్గ కన్వీనర్ శ్యాం ప్రసాద్ రెడ్డి పర్యవేక్షణలో సోషల్ మీడియా ఆత్మీయ సమావేశం జరిగింది.ముఖ్య అతిథులుగా సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ వేలూరు రాకేష్,వైయస్సార్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి,భాస్కర్ నాయుడు,అపరంజి రాజు,పాలప ద్మనాభం,తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలతో పాటు ప్రభుత్వం పేదల కోసం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో సోషల్ మీడియా కార్యకర్తలు దృష్టి సారించాలన్నారు.అదే సమయంలో ప్రతిపక్ష పార్టీ నాయకులు ప్రతినిత్యం అబద్ధపు ప్రచారాన్ని సామాజిక మాధ్యమం ద్వారా పెడుతున్న పోస్టులకు తగ్గట్టు వైయస్సార్ సోషల్ మీడియా వేదికగా వాస్తవాలు ప్రతిబింబించేలా ప్రజలకు వివరించాల్సిన బాధ్యత సోషల్ మీడియా కార్యకర్తలపై ఉన్నట్టు ఆయన గుర్తు చేశారు.రానున్న రెండు మూడు నెలలు ఎన్నికల సమయం కాబట్టి ఇది అత్యంత కీలకమన్నారు. ఈసారి కూడా ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్మోహన్ రెడ్డి రావడం ఖాయమని ఆయన తేల్చి చెప్పారు.ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆరోగ్యశ్రీ పరిమితిని త్వరలోనే 25 లక్షల రూపాయల వరకు పెంచబోతున్నట్లు ఆయన పేర్కొన్నారు.సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు,నియోజకవర్గ ఇన్చార్జ్ వేలూరి రాకేష్ మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలు సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో స్పీడ్ పెంచాలన్నారు. పార్టీ పరంగా వస్తున్న సమాచారం తోపాటు స్థానికంగా ఎమ్మెల్యేలు నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను కూడా ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమంలో పోస్టు పెట్టడంతోపాటు ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్,ట్విట్టర్ వంటి వాటిలో కూడా అప్లోడ్ చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉన్నట్టు ఆయన గుర్తు చేశారు.వైయస్ఆర్ పార్టీ నేతలపై ప్రతిపక్ష నేతలు వ్యక్తిగత విమర్శలు చేసినప్పుడు అంతే స్థాయిలో దీటుగా తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు.రానున్నది ఎన్నికల సమయం కాబట్టి సోషల్ మీడియా కార్యకర్తలు మరింత చురుగ్గా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీని మళ్ళీ అధికారంలో తీసుకురావడానికి సోషల్ మీడియా వేదికగా ప్రచార అస్త్రాలను సంధించాలన్నారు. ఈ సమావేశానికి మండల పరిషత్ సభ్యురాలు మస్తానమ్మ,ఎంపీటీసీ సరవన, సర్పంచులు రవి రెడ్డి,శేఖర్,వైఎస్ఆర్పి నాయకులు రాబర్ట్, శ్రీనివాసులు రెడ్డి, ఢిల్లీబాబుయాదవ్,పునీత్ కుమార్,శ్రీధర్ రెడ్డి, పలువురు సోషల్ మీడియా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో ఎమ్మెల్యే గ్రాంట్ నుండి 20 లక్షల సిమెంట్ రోడ్లు

విశాలాంధ్ర - పెద్దపంజాణి : మండల కేంద్రంలోని భద్రావలం గ్రామంలో జాతీయ రోడ్డు నుంచి గ్రామంలో నీ సిమెంట్ రోడ్లను పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ్ గ్రాంట్ నుంచి 20 లక్షల ఎమ్మెల్యే నిధులతో రోడ్లను వేస్తున్నట్లు స్థానిక సర్పంచ్ అఖిల జాఫర్ తెలిపారు వారు మాట్లాడుతూ భద్రాచలం గ్రామంలో ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే చొరవతో 20 లక్షల రూపాయల ఎమ్మెల్యే గ్రాంట్ నుంచి సిమెంట్ రోడ్లను మంజూరు చేసి జాతీయ రహదారి నుండి గ్రామంలో పలు రోడ్లు వేస్తుండటంతో ఎమ్మెల్యే గారికి రుణపడి ఉంటామని తెలియజేశారు గ్రామంలో దాదాపు వీధుల్లో సిమెంట్ రోడ్లు పూర్తవడంతో గ్రామంలోని ప్రజలు హర్ష వ్యక్తం చేశారు.

## రాజు పల్లి పంచాయతీలో ఆడుదాం ఆంధ్ర క్రికెట్ల పంపిణీ

విశాలాంధ్ర - పంజాని : మండలంలోని రాజు పల్లి పంచాయతీలో సోమవారం ఆడుదాం ఆంధ్ర క్రీడల కిట్లను స్థానిక సర్పంచ్ పూల శంకర్ రెడ్డి వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి స్థానిక ఎంపీటీసీ కృష్ణప్ప విద్యార్థులకు పంపిణీ చేశారు వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గ్రామాల్లోని విద్యార్థులు వారి ప్రతిభ ను గుర్తించి మట్టిలో మాణిక్యాలు గా గుర్తించి వారిని జాతీయస్థాయిలో తీసుకురావడానికి ముఖ్యమంత్రి కలలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## అంబేద్కర్ జాతీయ అవార్డు అందుకున్న మునికృష్ణ

విశాలాంధ్ర - కార్వేటినగరం : న్యూఢిల్లీలో డిఆర్ఎస్పి సుమనక్షర్ నేష నల్ ప్రెసిడెంట్ బీడీఎస్ గారి చేతుల మీదుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డును చిత్తూరు జిల్లా కార్వేటినగరం మండలం ఈ కె.ఎం పురం దళితవాడకు చెందిన తలారి మునికృష్ణ ఆదివారం అద్దుకోవడం జరిగింది. తలారి మునికృష్ణ చేసిన సేవలకు ఈ అవార్డు వచ్చినట్లు పేర్కొ న్నారు. గ్రామీణ స్థాయిలో పుట్టి సేవలు అందించడంతో దేశ రాజధానిలో అవార్డు అందుకోవడం చాలా సంతోషకరమని ఆ గ్రామస్తులు పేర్కొన్నారు. ఎవరు అందుకోవడం పట్ల స్నేహితులు దళిత సంఘం నాయకులు ఆశ్రమ హర్షం వ్యక్తం చేశారు.

## చెక్ పోస్ట్ వద్ద క్షుణ్ణంగా వాహనాల తనిఖీ

విశాలాంధ్ర పెద్దపంజాణి : మండలంలోని కోగిలేరు చెక్పోస్ట్ వద్ద సాధారణ తనిఖీలలో భాగంగా వాహనాలు తనిఖీ చేపట్టారు. సాయంత్రం మూడు గంటల నుండి 5 వరకు జరిగిన ఈ తనిఖీలలో వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి వాహనదారులకు రహదారి భద్రత నియమాలను వివరించారు. సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలని, ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని, సరైన లైసెన్సు కలిగి వాహనాలను నడపాలని వాహన దారులకు సూచనలు చేశారు.

## సర్కారు దిగొచ్చేదాకా సమ్మె విరమించం

**-అంగన్వాడీ కార్యకర్తల హెచ్చరిక**

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** జగన్ సర్కారు దిగొచ్చి అంగన్వాడీలు న్యాయమైన సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మె విరమించే ప్రసక్తే లేదని అంగన్వాడీ కార్యకర్తలు హెచ్చరించారు. అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వంతో జరిపిన చర్చలు విఫలమైన నేపథ్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం శ్రీకాళహస్తి ఐసీడీఎస్ కార్యాలయం వద్ద సీఐటీయూ, ఐఎఫ్టీయూ అనుబంధ సంఘాల అంగన్వాడీ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. వీరికి సంఘీభావం తెలియజేసిన సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య మాట్లాడు తూ... ఎన్నికల ముందు జగన్ అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను విస్మరిం చారన్నారు. తెలంగాణా కన్నా వేతనం ఎక్కువగా ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలన్న సుప్రీం కోర్టు నిబంధనలను తుంగలో తొక్కి జగన్ సర్కార్ అంగన్వాడీల శ్రమను దోచుకుంటోందని విమర్శించారు. అంగన్వాడీలు రిటైర్మెంట్ అనంతరం రూ.5 లక్షలు గ్రాట్యుటీ ఇవ్వా లని... మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు చేయాలని... రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలన్న కనీస డిమాండ్లను జగన్ సర్కారు పట్టించుకో కపో వడం దారుణమన్నారు. అర్హులైన హెల్పర్లకు వర్కర్లు గా ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. రాజకీయ వేధింపులు మానాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్న అంగన్వాడీలా ప్రతిపాదనలను ప్రభుత్వం పట్టించుకోకుంటే సమ్మె ఆగేదే లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పెనగడం గురవయ్య, రేవతి, పుష్ప, సౌజన్య, ఐఎఫ్టీయూ నేతలు భారతి తదితరులు పాల్గొన్నారు. కాగా అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన ధర్నాకు దివంగత మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ మద్దతు తెలి పారు. ధర్నాలో కొద్దిసేపు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అంగన్ వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు.

## ఏఐటీయూసీ తిరుపతి జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయండి

**విశాలాంధ్ర - తిరుపతి :** పాత మున్సిపల్ ఆఫీస్ కూడలి లో భవన నిర్మాణ కార్మిక సంఘం నగర సమితి ఆధ్వర్యంలో డిసెంబర్ 17, 18, 19 తేదీల్లో జరిగే తిరుపతి జిల్లా ప్రథమ మహాసభలు జయప్రదం చేయాలని కరపత్రాలు విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్ష కార్యద ర్శులు హరిబాబు, శెట్టిపల్లి రవిలు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టాన్ని దేశంలో ప్రైవేటు బిల్లు పెట్టి సాధించిన ఘనత ఏఐటియూసి దని అలాంటి ఏఐటియుసి తిరుపతి జిల్లా ప్రథమ మహాసభలు శ్రీకాళహస్తి పట్టణంలో జరుగుతున్నాయని ఈ మహాసభలలో భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొం టున్న పలు సమస్యలపై చర్చలు జరిపి తీర్మానాలు చేస్తామని రానున్న కాలంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధినిడబ్బులు వాడుకున్న ప్రభుత్వాలు తిరిగి జమ చేయాలని అలాగే భవన నిర్మాణ కార్మికులు ఉండడానికి రెస్ట్ రూములు .బాత్రూములు ఏర్పాటు చే యాలని 50 సంవత్సరములు నిండిన వారికి కేరళ ప్రభుత్వ సలహాలు 6000 పింఛన్ సౌకర్యం కల్పించాలని ఇంకా భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొ ంటున్న అనేక సమస్యలపై చర్చించి తీర్మానాలు రూపొందిస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా 17వ తారీకు జరిగే భారీ బహిరంగ సభకు భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున కదలి రావాలి అని వారు పిలుపునిచ్చారు.

## బొజ్జల రిషితారెడ్డికి స్వాగతం పలికారని తాగునీరు బంద్

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో వైసీపీ నేతల ఆగడాలకు అంతేలేకుండా పోతోంది. అధికార పార్టీ అక్రమాలను ప్రశ్నించే ప్రతిపక్ష పార్టీ వారిపై అక్రమ కేసులు పెడుతూ వేధించడం నిత్యకృత్యమైంది. ఇపుడు వైసీపీ నేతలు మరో అడుగు ముందుకేశారు. తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డికి స్వాగతం పలికారనే అక్కసుతో తాగునీరు బంద్ చేసిన సంఘటన మంగళవారం వెలుగు చూసింది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. 'బాబు ష్యూరిటీ... భవిష్యత్తుకు గ్యారంటీ' కార్యక్రమంలో భాగంగా బొజ్జల రిషితారెడ్డి సోమవారం శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని 32వ వార్డులో దర్గా మిట్ట ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు కొందరు బొజ్జల రిషితారెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. ఇలా చేయడం స్థానికంగా ఉన్న వైసీపీ నేతలకు ఆగ్రహం తెప్పిం చింది. తెలుగుదేశం వారు కట్టిన స్వాగత తోరణాలను ఇళ్ల యజమానుల వద్ద బలవంతంగా తీయించారు. రిషితారెడ్డి పర్యటన ముగిసిన వెంటనే దర్గామిట్ట ప్రాంతంలో పురపాలక సంఘం వారు ఏర్పాటు చేసిన తాగునీటిని కొళాయిని తొలగించారు. కొళాయిని తొలగించి డమ్మీ ఏర్పాటు చేశారు. దీంతో ఆ ప్రాంత వాసులకు తాగునీరు బంద్ అయింది. ఈ విషయంపై స్థానికులు ఫిర్యాదు చేయడంతో దివంగత మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ దర్గామిట్ట వద్దకు వచ్చారు. తాగునీరు బంద్ చేసిన విషయాన్ని స్థానికులు ఆమె దృష్టికి తెచ్చారు. దీంతో ఆమె వెంటనే పురపాలక సంఘం కమీషనరు రమేష్ బాబుకు ఫోన్ చేశారు. తాగునీరు ఎందుకు బంద్ చేశారని నిలదీశారు.

### బడుగు బలహీన వర్గాల పక్షపాతి
## జెడికి ఎంఎల్ఏ టికెట్ ఇవ్వాలి

**విశాలాంధ్ర - చంద్రగిరి:** బడుగు బలహీన వర్గాల పక్షపాతి జెడీ రాజశేఖర్ కి సత్య వేడు టిడిపి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని చంద్రగిరి అంబేద్కర్ ఆశయ పోరాట సమితి అధ్యక్షులు బాదూరు ఎల్లయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం జేడీ రాజశేఖర్ 55వ జయంతిని పురస్కరించుకొని చంద్రగిరి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ వద్ద దళిత సంఘ నాయకులు భారీ కేక్ కట్ చేసి జెడి రాజశేఖర్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బాదురు ఎల్లయ్య మాట్లాడుతూ జెడి రాజశేఖర్ దళిత బడుగు బలహీన వర్గాలు మరియు మైనార్టీలకు జిల్లాలో ఏ సమస్య తలెత్తిన తన సమస్యగా భావించి ఆ సమస్య పరిష్కార దిశలో పయనిస్తూ దళితుల మన్నన పొందిన నాయకుడిగా ఉమ్మడి జిల్లాలో గుర్తింపు పొందారని ఆ గుర్తింపు కు టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు జెడి రాజశేఖర్ సత్య వేడు నియోజకవర్గ ఎమ్మెల్యేగా అవకాశం కల్పించి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారని అయినా దురదృష్టవశాత్తు ఆయన గెలవలేకపోయారన్నారు. అయినా ఆయన నిరుత్సాహపడక నియోజకవర్గం లో పర్యటిస్తూ ప్రజల దీవెనలు పొందుతున్నాడని తెలిపారు. ఇలా పేరొందిన దళిత నాయకుడు ఎమ్మెల్యేగా గెలిచి మరెన్నో సేవలు అందించాలని ఆ ఏడుకొండలస్వామిని వేడు కుంటూ ఆయనకు ఆయురా రోగ్యాలు ఆ కుటుంబం పై ఉంచి ఆయన ఎమ్మె ల్యేగా మరల పోటీ చేసి గెలుపొందేలాగా ఆశీస్సులు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యానాదుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పర మాలగోపి, విసిరి పాటి శంకర్, కొప్పుల వెంకటేష్, నరేష్ కుమార్ నాయుడు, దళిత నాయకులు పాల్గొన్నారు.

## చేనేతలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

**విశాలాంధ్ర - వరదయ్యపాలెం :** తిరుపతి జిల్లా, సత్యవేడు నియోజకవర్గం,వరదయ్యపాలెం మండలం లోని కారిపాకం గ్రామంలో దేవాంగ, చేనేత నాయకులు పర్యటించి మీచౌంగ్ తుఫాన్ భాదిత చేనేతలను కలసి,వారి ప్రస్తుత పరిస్థితిని తెలుసుకున్నారు.వ్యవసాయం తరువాత అతి పెద్ద కుటీర పరిశ్రమ ఐన చేనేత ఇప్పటికే అంపశయ్యపై ఉందని,గోరుచుట్టుపై రోకటి పోటులా ఇప్పుడు తుఫాన్ ప్రభావం చూపిందని అన్నారు.జిల్లా లోని వెంకటగిరి,శ్రీకాళహస్తి,సత్యవేడు,గూడూరు,చంద్రగిరి నియోజకవర్గాలతో పాటుగా పుత్తూరు లోని చేనేత మగ్గాలపై ఉన్న నూలు,పట్టు,జరీ లాంటి ముడిసరకులు,తేమ చేత పాడయిపోయిందని, నాణ్యత కోల్పోయినదని వారు తెలిపారు.గుంతల్లో నీరు చేరడంతో కొన్ని పని ముట్లు దెబ్బతిన్నదని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం సంబందిత అధికారులచే క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి,నష్ట పోయిన చేనేతలకు తగు నష్ట పరిహారం వెంటనే ఇప్పించి చేనేతలను ఆదుకోవాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ దేవాంగ సాధికార సమితి కన్వీనర్ మరియు రాష్ట్ర దేవాంగ సంఘం కార్యవర్గ సభ్యులు శివశంకర నాప మునిరాజా,ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ తిరుపతి జిల్లా కార్యదర్శి,బుద్ది విజయలక్ష్మి(సూ ళ్లూరు పేట),సంయుక్త కార్యదర్శి బండారు శారద,స్థానిక చేనేతలు సప్రం సుధాకర్,చలపతి,రఘునాథ్, హరికృష్ణ,బాలాజీ,పలువురు చేనేతలు,మహిళలు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తి పట్టణ ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో జరుగుతున్న ఎస్ఎఫ్ఐ శ్రీకాళహస్తి డివిజన్ మహాసభల సందర్భంగా ఆ సం ఘం జిల్లా అధ్యక్షుడు భగత్ రవి ఆధ్వర్యంలో కమిటీ ఎన్నిక జరిగింది. పట్టణా ధ్యక్షుడిగా చుట్టు గురువయ్య, కార్యదర్శిగా హరీష్, ఉపాధ్యక్షులుగా మోహన్, అశ్రఫ్, సహాయకార్యదర్శులుగా లోకేష్, సతీష్, కుమార్ తో పాటు మరో 15 మంది కమిటీ సభ్యులుగా ఎంపికయ్యారు. నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూశ్రీకాళహస్తిలోవిద్యార్థి,విద్యారంగాసమస్యలపైపోరాడుతామన్నారు.

## బంగారమ్మకు ప్రత్యేక అభిషేకాలు పూజలు

**విశాలాంధ్ర - కార్వేటినగరం :** కార్వేటి నగరం గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు ఆలయం వద్ద పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. పరిసర గ్రామాల నుండి దళితులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కే ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కార్యదర్శి చంద్రశేఖర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పులివర్తినాని గెలిపించుకొందాం

**-పులివర్తి సుధా రెడ్డి**

**విశాలాంధ్ర - చంద్రగిరి:** పులివర్తి నాని ని గెలిపిం చుకు ని భావిత రాలకు భవిష్యత్తు ఇద్దామని పులి వర్తి సుధారెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర యువతకు ఒక్క తెలుగు దేశం పార్టీ తోనే భవిష్యత్తు ఉం టుందని యువతకు తాయిలాలు ఎరచూపి పబ్బం గడుపు కొనే నాయకుడు తో అప్రమ తంగా ఉండాలని చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పులివర్తి నాని సతీమణి సుధా రెడ్డి అన్నారు. ఒక్క అవకాశం ఇవ్వండి 2024 ఎన్నికలలో ఎమ్మెల్యేగా పులివర్తి నానిని గెలిపించండి అభివృద్ధి ఏమిటో చేసి చూపిస్తారని భరోసా ఇచ్చారు."మీ ఇంటి వద్దకు మీ పులి వర్తి నాని" "బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారె ంటీ" కార్యక్రమంలో భాగంగా చంద్ర గిరి మండలం, చంద్రగిరి పంచాయతీ, పాటపేట సాయిబాబా ఆలయం లో సుధారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటి ఇంటికి ప్రచారాన్ని ప్రారంభించారు. ముందుగా పులివర్తి సుధా రెడ్డికి టిడిపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. పులివర్తి నానికి జై అంటూ నినాదాలు చేశారు. దుబాసి వీది, కావమ్మ గుడివీధి రాయలకోట లో సుధా రెడ్డి ఇంటి ఇంటికి వెళ్లి ఆత్మీయ పలకరింపుతో "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" "బాబు షూ రిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్ర మాలతో కరపత్రాలు పంచుతూ సమస్యలను తెలుసు కుంటూ భరోసా కల్పిస్తూ ముందుకు సాగారు. ప్రస్తుత వైకాపా ప్రభుత్వంలో స్థానిక శాసన సభ్యులు చెవన్నకి అభివృద్ధి అంటే చీరలు గడియారాలు స్వీట్ బాక్స్ లు పంచటమే అభివృ ద్ధిగా బావించి నియోజకవర్గాన్ని 20 సంవత్సరాలు వెనక్కి నెట్టారని ఆరోపించారు. ప్రజలంతా జరుగుతున్న పరిణామాలను క్షుణ్ణంగా పరిశీలించి రాబోవు ఎన్నికలలో పులివర్తి నానిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాషా, జడ్పిటిసి మాజీ సభ్యులు వీరంగారి రమేష్ రెడ్డి, బాపనపట్టు అమ్ములు, సక్కూరి ధనంజయ రెడ్డి, శింగుసుధ, లంకెల్ల లలిత, కాపు వీధి సునీల్, రాజులు గారి వినోద్ రెడ్డి, రాజులు గారి అనిల్ రెడ్డి, ఎల్లప్ప రెడ్డి, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు షేక్ మన్సూర్, గుర వారెడ్డి, మోహన్ రెడ్డి (బుజ్జి), నాయుడమ్మ, సుబ్బమ్మ, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**In The Court Of The Principal Junior Civil Judge: Srikalahasthi.**
**O.S.No. 256/22**

Between:
Bank Of India Srikalahasthi Branch rep by its Constituted Attornery. ..........Plaintiff
And
1). Moddu Kalyani, 2). Moddu Rahithya (Minor), 3). Moddu Lokesh (Minor) ...Defendents.

**ప్రతి వాదికి సమన్లు**

పైన పేర్కొన్న వారి బ్యాంక్ అఫ్ ఇండియా శ్రీకాళహస్తి బ్రాంచి వారు నీపై తనకు రావలసిన భాకీ కొరకు పై దావాను దాఖలు చేసియున్నారు. సదరు శ్రీ కోర్టు వారు నీకు దావా సమన్లును కోర్టు ద్వారా మరియు పోస్టు ద్వారా పంపినా నీకు చేరనందున నీహాజరు నిమిత్తము సదరు దావాను 18.12.2023వ తేదిన ఉదయం: 10.30 గంటలకు పై కోర్టు నందు హాజరై మీకు గల ఆక్షేపణలు నీద్వారా గానీ లేదా మీ లాయరు ద్వారా గానీ తెలియపరచుకోవలెయును. లేనిపక్షాన మీ పరోక్షమున దావాను విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

**పి. పట్టాభి రెడ్డి. బి.కాం., బి.ఎల్.,**
**అడ్వకేటు, శ్రీకాళహస్తి**

## ప్రతి ఇంటా అభిమానం.. లబ్ధిదారుల్లో సంతోషం

### సంక్షేమ సారథి వెంటే.. మేమంతా అంటున్న జనం

### గడపగడపలో ఆత్మీయ పలకరింపుకు నీరా'జనం'

**విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :** "ప్రతి ఇంటా ఎనలేని అభిమానం.. జగనన్న ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలతో లబ్ధిదారుల గుండెల్లో నిండుకున్న సంతోషం.. పల్లె ప్రగతితో పెరుగుతున్న జనాదరణ.. పార్టీ శ్రేణుల సత్కారాలు.. సన్మానాలు.. అన్నింటికీ మించి గడప గడపలో మహిళలు ఎదురేగి కర్పూర హారతులతో ఘన స్వాగతం పలుకుతూ చెవిరెడ్డి లక్ష్మీ పట్ల తమ ఆత్మీయతను చాటుతున్నారు."తిరుపతి రూరల్ మండలం వెంకటపతి నగర్ పంచాయతీ లో మంగళవారం గడప గడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని రెండవ రోజు చేపట్టారు. జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు వివరిస్తూ స్థానిక సమస్యలపై ఆరా తీస్తూ ప్రతి గడపకు వెళుతున్న చెవి రెడ్డి లక్ష్మీకి అపూర్వ ఆదరణ లభించింది. వృద్ధులు, చంటి బిడ్డలను ఆప్యాయంగా పలుకరించిన చెవిరెడ్డి లక్ష్మీ వారి ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. గత ఎన్నికల్లో తన భర్త చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించారని, ఆ నాటి నుంచి నేటి వరకు జనం సంక్షేమం కోసం తపి స్తూ పల్లె ప్రగతిని పరుగులు పెట్టిస్తున్నారని, జగనన్న ప్రభుత్వం సంక్షే మాన్ని అందిస్తుంటే ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని చెప్పారు. ఇప్పటి వరకు జరిగిన సంక్షేమం, అభివృద్ధి పనులు యదావిధిగా కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.

## KUPPAM MUNICIPALITY

**'e' Procurement Tender Notice**
**Roc. No: 1924/2023/E1, Dt:13.12.2023**
**Tender Notice No.74 to 83/2023/E1, Dt:13.12.2023**

| | |
|---|---|
| 1. No. of Works | : 10 No's |
| 2. T.S.Amount/E.C.V. Amount | : 107.90 Lakhs |
| 3. Bid Document Downloading Start Date | : 13.12.2023 at 11.00 AM |
| 4. Bid Document Downloading End Date | : 27.12.2023 at 3.00 P.M |
| 5. Bid Document Submission Closing Date | : 27.12.2023 at 3.30 P.M |
| 6. Price Bid Opening Date | : 27.12.2023 at 3.31 P.M |
| 7. Name & Address of the Concerned Officer | : Commissioner, Kuppam Municipality, Kuppam-517425. Cell: 9849901049. |

Further details can be seen @ 'e'procurement market place at https://tender.apeprocurement.gov.in from 13.12.2023 at 11.00 AM

Sd/-
Commissioner
Kuppam Municipality.

# అభివాదం చేస్తూ... ఆప్యాయతను పంచుతూ

### గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

**విశాలాంధ్ర - చంద్రగిరి:** చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీ పరిధిలో రెండవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నిర్వహించారు. మంగళ వారం పాకాలవారిపల్లి, అమాసవారి పల్లి, కోనంగి వారిపల్లి, జక్కలవారిపల్లి రవణప్పగారిపల్లి, పాతపేట అంబేద్కర్ కాలని బోడిగుట్ట వారిపల్లి, ఇర్విశెట్టివారిపల్లి, తువ్వశేనుపల్లి, యస్టికాలని, తూర్పుపల్లి, గడ్డక్రిందపల్లి గ్రామాల్లో పర్యటించారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా ఆశీర్వ దించాలని కొరారు. ప్రతి పల్లెలో సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన సంక్షేమం స్థానిక ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన అభి వృద్ధి కళ్లకు కనబడుతోందన్నారు. పనపాకం పంచాయతీ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి అడుగడుగునా జనం నీరాజనం పలికారు. స్థానిక సమస్యలు ఆయన దృష్టికి తీసుకు వెళ్లగా తక్షణం పరిష్కరించాలని అక్కడి అధికారులకు సూచించారు. ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి స్థానిక అధికారులను సమన్వయం చేసుకుంటూ ఎక్కడి సమస్యలను అక్కడే పరిష్కరిం చేలా నిర్ణయాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుబ్రమణ్య స్వామి ఆలయంలో షష్టి పూజలు

**విశాలాంధ్ర - పాకాల :** పాకాల పట్టణ సమీపంలోని ఊట్ల వారి పల్లి ఆనంద గిరిపై వెలసియున్న వల్లి సమేత సుబ్ర మణ్య స్వామి వారి ఆలయంలో ఈనెల 18వ తేదీ సోమవారం షష్టి పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మహాసముద్రం పట్టాభిరెడ్డి తెలిపారు. షష్టి సందర్భంగా ప్రత్యేక పూజలతో పాటు ,స్వామివారి కల్యాణోత్సవం నిర్వహిస్తామని ఈ కల్యాణోత్సవంలో పాల్గొనదల చిన భక్తులు 1,116 రూపాయలు చెల్లించి పూజలో పాల్గొనవచ్చునన్నారు. . స్వామి వారి 50 అడుగుల విగ్రహానికి విరాళాలు అందజేసిన భక్తులకు ఉచితంగా కల్యాణో త్సవంలో పాల్గొనే అవకాశం కలిగిస్తున్నామన్నారు. పూజలో పాల్గొన్న భక్తులకు కాణి పాక వినాయక స్వామి వారి పెద్ద లడ్డుతోపాటు ఇతర ప్రసాదాలు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలో ఇ వో యువరాణి , ఆలయ కమిటీ సభ్యులు రేవతి ,మాధవి సిబ్బంది ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన కోటి బిల్వ, కుంకుమార్చన పూజలు

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో నెలరోజుల పాటు స్వామి అమ్మ వార్లకుకు నిర్వహించిన కోటి బిల్వార్చన, కోటి కుంకుమార్చన పూజలు మంగళవారం ముగిశాయి. 12ఏళ్ల తరువాత ముక్కంటి ఆలయంలో ఈ అర్చన నిర్వహించారు. ఈ అర్చనలు ముగింపు సందర్భంగా ఆలయంలో కుంభం వేసి వివిధ రకాల పూజలు శాస్త్రోక్తంగా చేశారు. అనంతరం బిల్వార్చన, కుంకుమార్చన పూజా ద్రవ్యాలను మంగళ వాయిద్యాలు, మేళ తాళాల మధ్య స్వర్ణముఖినది వద్దకు తీసుకువచ్చారు. ఈ పూజా ద్రవ్యాలను వేదపండితుల మంత్రచోచ్ఛరణల మధ్య స్వర్ణముఖినదిలో కలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, కార్యనిర్వహణాధికారి కేఎస్ రామారావు, ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.

## తెలుగుదేశంతోనే పేదలకు బంగారు భవిత

### -రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతినాయుడు

**విశాలాంధ్ర-తొట్టంబేడు:** తెలుగుదేశం పార్టీతోనే పేదలకు బంగారు భవిత వస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతినాయుడు అన్నారు. తొట్టంబేడు మండలం బోనుపల్లెలో మంగళవారం 'బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీ' కార్యక్రమం నిర్వహించారు. గాలి చలపతినాయుడుకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్థానికులు తమ సమస్యలను గాలి చలపతినాయుడుతో ఏకరువు పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పేదల జీవితాలు అగమ్యగోచరంగా మారాయన్నారు. నిత్యావసర సరుకుల ధరలు పెరగడంతో సామాన్యులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వైసీపీ హయాంలో కనీసం ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదన్నారు. తొట్టంబేడు మండల ంలో తెలుగుదేశం పార్టీ హయాంలో మాత్రమే అభివృద్ధి పనులు జరిగాయన్నారు. గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి జరగాలంటే వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మినీ మేనిఫెస్టోతో ప్రజలు జీవితాల్లో తప్పకుండా వెలుగులు వస్తాయని ఆయన చెప్పారు. అందుకే ప్రజలందరూ తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోనుపల్లె మాజీ సర్పంచ్ లక్ష్మమ్మ, టీడీపీ సీనియర్ నేత రామానాయుడు, బూతు కన్వీనరు రాజేంద్ర, ఐటీడీపీ సునీల్, కాళయ్య, అంకయ్య, దాము, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### పెండింగ్లో ఉన్న అపిల్స్ను పరిష్కరించి

# ఆర్టీసీ ఉద్యోగులకు న్యాయం చేయాలి

### ఆందోళన కార్యక్రమంలో ఎన్ఎంయు రాష్ట్ర కార్యదర్శి చెంచులయ్య

విశాలాంధ్ర- సత్యవేడు:నెలల తరబడి పెండింగ్లో ఉన్న అపిల్స్ను సానుకూ లంగా పరిష్కరించి ఉద్యోగులకు న్యాయం చేయాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి చెంచులయ్య కోరారు.తమ డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం సత్యవేడు డిపో గ్యారేజ్ ఎదుట ఎర్ర బ్యాడ్జీలు ధరించి టి విరామ సమయంలో ఆందోళన దిగారు. ఈ సందర్భంగా ఎన్ఎంయు రాష్ట్ర కార్యదర్శి చెంచులయ్య మాట్లాడుతూ ఈపీఎఫ్ 95 మరియు సిపిఎస్ పై ఆప్షన్ నిలుపుదల చేసి ఉద్యోగి ఎప్పుడైనా ఆప్షన్ను ఇచ్చుకునే వెసులుబాటు బాటు కల్పించా లన్నారు. ఆర్టీసీ ఉద్యోగులకు ఈహెచ్ఎస్ నుంచి మినహాయింపు చేసి సంస్థలో ఇదివరకే ఉన్న పరిమితి లేని వైద్యాన్ని కొనసాగించాలని ఆయన కోరారు.వివిధ కారణాలతో రిటైర్ అయిన సంస్థ నుంచి నిష్క్రమించిన ఉద్యోగులందరికీ సెటిల్మెంట్ చేయుటకు ఉద్యోగుల గ్రాడ్యూటీ, మరియు టెర్మినల్ లీవ్ ఎంకేషమెంట్ సిఎఫ్ఎంఎస్లో అప్లోడ్ చేయించి చెల్లింపు లకు జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని డిమాండ్ చేశారు.మెడికల్ లీవ్లో ఉన్న ఉద్యోగులందరికీ ప్రభుత్వ నిబంధనల మేరకు వేతనము చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ జీవో ప్రకారం మహిళా ఉద్యోగులకు పిల్లల సంరక్షణ సెలవు వారు అడిగినప్పుడు ఇవ్వా లన్నారు.సుదీర్ఘకాలం పెండింగ్లో ఉన్న ఉద్యోగులకు ప్రభుత్వ నిబంధన లతో సంబంధం లేకుండా సంస్థ నిబంధనల మేరకు ఇకనైనా ఆలస్యం కాకుండా ప్రమోషన్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. గ్యారేజీలో ఖాళీలను ప్రమోషన్ల ద్వారా రిక్రూట్మెంట్ ద్వారా భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. గ్యారేజీ ఉద్యోగుల అవసరమైన స్పెషల్ టూల్స్ మరియు అవసరమైన మెటీరియల్ సకాలంలో ఇప్పించాలని ఆయన కోరారు. అన్ని గ్యారేజీల యందు డైనింగ్ హాల్లో టాయిలెట్స్ వినియోగిం చుకునే విధంగా ఏర్పాటు చేయాలన్నారు.ఏప్రిల్ 2022 నుంచి పెండి ంగ్లో ఉన్న మంత్లీ ఇన్సెంటివ్స్ ఉద్యోగులందరికీ చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు.విధి నిర్వహణలో ఉద్యోగు లపై దాడి చేస్తున్న వారి మీద చట్టబరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.పోటీలు తట్టు కొని ప్రయాణికులను ఆకర్షించే విధంగా 3000 కొత్త బస్సులు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం చొరవ చూపాల న్నారు.సిఎఫ్ఎంఎస్ విధానం వల్ల ఆఫీసు ఉద్యోగుల మీద తీవ్రమైన పనివారం పెరిగి వత్తిడికి గురవు తున్నట్టు ఆందోళన వ్యక్తం చేశారు. అదనపు పని గంటలు మరియు సెల వు రోజుల్లో పని చేసినప్పటికీ వారిని ఇంకా ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు. అందువల్ల అదనపు సిబ్బందిని అవసరమైన ఫర్ని చర్స్ కంప్యూటర్స్ను ఏర్పాటు చేసి వారి మీద పని భారము తగ్గించా లన్నారు. అవినీతి ఆరోపణలను అధికార దుర్వినియోగాలను ఎదుర్కొం టున్న కొంతమంది అధికారుల మీద కొంతమంది సూపర్వైజర్స్ మీద విచారణ జరిపించి చర్యలు తీసుకొని పారదర్శక పాలన అందించాలని ఆయన కోరారు. తదనంతరం సమస్య లపై ఆర్టీసీ డిపో మేనేజర్ కు విన తిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ నాయకులు కే.వెంకట య్య, డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ టి. సుధాకర్,గ్యారేజ్ అధ్యక్షులు ఎం.నరేష్ ,గ్యారేజ్ కార్యదర్శి ఎస్.శేఖర్, సీనియర్ అసిస్టెంట్ కె.సి.బాల సుబ్రమ ణ్యం,రికార్డు అసిస్టెంట్ హరిబాబు,స్టోర్స్ సూపరింటెండెంట్ గణేషన్, ఆయిల్ ఎడిసి టి గోపన్నగారు,సీనియర్ నాయకులు బి.ఎం. ఎస్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర కిట్టులు పంపిణీ

**విశాలాంధ్ర - పుత్తూరు టౌన్:** నారాయణ వనం మండలం కేంద్రములోని ఆడుదాం ఆంధ్ర ప్రోగ్రామ్ క్రింద సచివా లయములో నమోదైన టీములకు గౌరవ జిల్లా పరిషత్ ఫైనాన్స్ కమిటీ సభ్యుడు నారాయణవనం కె. సుమన్ కు మార్ ఆయన చేతులు మీదుగా క్రికెట్ కిట్లు. బాట్ మింటన్ కిట్లు. వాలీబాల్ కిట్లు అందించడం జరిగింది గ్రామ పంచా యతీ కార్యదర్శులకు మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందుఅందజేసియున్నారు. సదరు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

**విశాలాంధ్ర-కోట:** మీచౌంగ్ తుఫాన్ కారణంగా నష్టపోయిన బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని గూడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. కోట మండలం కొత్తపట్నం పంచాయతీలోని గ్రామంలో వరదలు కారణంగా నష్టపోయిన మత్స్యకారులను మంగళవారం ఆయన పరామ ర్శించారు.గ్రామంలో ఎక్కువగా రోడ్లు,తాగడానికి నీరు,కరెంటు లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని కానీ ప్రభుత్వం దానిపై శ్రద్ధచూపలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గోవిందపల్లిపాలెంకు బ్రిడ్జిని నిర్మిస్తానని మత్స్యకారులకు హామీ ఇచ్చారు.అనంతరం నష్టపోయిన బాధితులకు నిత్యవసర సరుకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగు రైతు విభాగ రాష్ట్ర కార్యదర్శి పలగాటి భాస్కర్ రెడ్డి,సర్వేపల్లి నియోజకవర్గం పరిశీలకులు పెంచలరావు, తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి బిల్లుచెంచు రామయ్య,కార్యనిర్వాహ కార్యదర్శి కోటేశ్వర్ రెడ్డి,బీసీ సెల్ నాయ ుకులు తీగల సురేష్ బాబు, ఎరటపల్లి వసంత్ కుమార్ రెడ్డి,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తిరుమూరు మురళి,ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఇన్నమాల అనూక్,టిఎన్టియుసి అధ్యక్షుడు చెంగల రావు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### ---- డాక్టర్ దివాకర్ ----

**విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ:** దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి దివాకర్ అన్నారు మండలంలోని పార్లపల్లి కొత్తపాలెం పంచాయతీలలో మంగళవారం వికాసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమం నిర్వహించారు.ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన వికాసిత్ భారత్ సంకల్ప్ యాత్ర ప్రచారంలో భాగంగా, కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామీణ స్థాయిలో ప్రజలకు తెలియడానికి యాత్ర కార్యక్రమం నిర్వహిం చారు ఇందులో భాగంగా డాక్టర్ దివాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాలను గ్రామ పంచాయతీలలో స్థానిక సంస్థలను సమాచారం, విద్య మరియు కమ్యూనికేషన్ (ఐఈసి ) వ్యాన్లను ఉపయో గించి వారి ప్రయోజనాల కోసం ప్రభుత్వ పథకాలను ఉపయో గించుకో వాలని ప్రజలకు వివరిస్తుందన్నారు. యాత్ర యొక్క కేంద్ర బిందువు మహిళా-కేంద్రీకృత పథకాల గురించి అవగాహనను పెంచు తోంది, లబ్ధిదారులు ప్రధానమంత్రి ఉజ్వల పథకం కోసం నమోదు చేసుకున్నారు. ఆరోగ్య శిబిరాలు కూడా ఏర్పాటుచేసి ప్రజలకు వైద్యం అందిస్తున్నదన్నారు. వికసిత్ భారతత సంకల్పయాత్ర కేంద్ర ప్రభుత్వం ద్వారా జరిగేటటువంటి కొన్ని పథకాలలో ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన అనే కార్యక్ర మం ద్వారా ప్రతి గర్భవతికి మొదటి కాన్పుకు 5000 రూపాయలు మరి యు రెండవ కాన్పులో ఆడబిడ్డగానే అయితే మరోక 5000 రూపాయలు వారి అకౌంట్లో జమ చేయబడుతుందన్నారు. జనని సురక్ష యోజన అనే పథకం కింద ప్రభు త్వ వైద్యశాలలో ప్రసవించిన వారికి వెయ్యి రూపాయలు వారి అకౌంట్లో జమ చేయబడుతుందన్నారు. ఈ పథకాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ అనే కార్యక్రమం ద్వారా ప్రతి గర్భవతిని ప్రతి నెల 9వ తారీఖున ప్రభుత్వ వైద్యాధికారిచే పరీక్షలు చేయించి టీకాలు వేసి స్కానింగ్ లు కూడా ఉచితంగా చేయబడుతుంది తరువాత అనీమియా ముక్తభారత్ అనే పథకం ద్వారా ఆరు నెలల నుండి ఐదు సంవత్సరాలు పిల్లలకందరికీ ఐరన్ సిరప్ఇవ్వబడుతుంది,ఐదు నుండి 15 సంవత్సరాల పిల్లలకందరికీ పాఠశాలలలో ఐరన్ టాబ్లెట్స్ ఇవ్వబడుతుంది. గర్భవ తులకు బాలింతలకు అందరికీ కూడా ఐరన్ టాబ్లెట్స్ ఇవ్వబడు తుంది అలాగే రక్తహీనత కలిగిన వారికి ఐరన్ టాబ్లెట్స్ ఇవ్వబడుతుంది ఈ కార్యక్రమం ద్వారా రక్తహీనతను నివారించవచ్చు తరువాత పీఎంజేఏవై ప్రధానమంత్రి జన ఆరోగ్య యువజన అనే పథకం కింద ఐదు లక్షల ఆరోగ్య బీమా దేశంలో ఎక్కడైనా వర్తించేటట్టు చేయబడుతుందన్నారు. క్షయ వ్యాధి నివారిం చడానికి పరీక్షలు మరియు చికిత్స చేయబడుతుంది. దీర్ఘకాలిక వ్యాధులైన మధుమేహ వ్యాధి, కిడ్నీ వ్యాధులు, రక్తపోటు వ్యాధులపై నిర్లక్ష్యం చేయకుండా అందుబాటులో ఉన్న వైద్య అధికారుల సంప్రదించి వైద్యం చేయించుకోవాలన్నారు, కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పథకాలు ప్రజలకు ఉపయోగపడుతున్నాయి అన్నారు. ఇందులో భాగంగా వికాసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో భాగంగా రైతుల కోసం ప్రదర్శించిన డ్రోన్ ప్రదర్శన ఎంతో ఆసక్తిని రేకెత్తించింది."డ్రోన్ దీదీ పథకం" ప్రారంభిం చడంతో - దీని కింద మహిళా స్వయం సహాయక బృందాలకు డ్రోన్లు అందించబడతాయి, ఇద్దరు మహిళలకు అవసరమైన శిక్షణతో పాటు - డ్రోన్ విమానాలను చూసేందుకు పెద్ద సంఖ్యలో మహిళలు కూడా ముందుకు వస్తున్నారు. , మంత్రిత్వ శాఖ తెలిపింది. సమూహాలు డ్రోన్ సేవలను రుసుముతో అద్దెకు తీసుకుంటాయి, కానీ ఇది గ్రూప్ సభ్యులకు మరొక ఆదాయ ప్రవాహంగా ఉపయోగపడుతుందన్నారు ఈ కార్యక్ర మంలో సిహెచ్ఓ వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ ముని కృష్ణారెడ్డి, చలపతి.కొత్తపాలెం సర్పంచ్ భర్త కేతరి హరిప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## కళా ఉత్సవ పోటీలలో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర- బైరెడ్డిపల్లి: కార్వేటి నగరంలో మంగళవారం జరిగిన జిల్లా స్థాయి కళా ఉత్సవ పోటీలలో ఏపీ మోడల్ స్కూల్ బైరెడ్డిపల్లి పిల్లలు ఏడు మంది పాల్గొన్నారు. పావని, హేమలత ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి కార్తిక్,, మనోజ్ లు గెలుపొందినట్లు ప్రిన్సిపాల్ అనిత తెలిపారు. ప్రథమ బహుమతి పొందిన వారు రాష్ట్రస్థాయి పోటీల్లో 14, 15 వ తేది ల లో విజయవాడలో పాల్గొంటారు.

## ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - కార్వేటినగరం: ఓటు హక్కును ప్రతి ఒక్కరూ బాధ్యతగా వినియోగించుకోవాలని ఆర్.ఐ రెడ్డెప్ప అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొల్లాగుంట గ్రామంలో తహసీల్దార్ రవికుమార్ ఆదేశాల మేరకు వీవీ ఎం మిషన్లపై అవహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్.ఐ మాట్లాడుతూ గతంలో ఏ గుర్తుకు ఓటు వేసినట్లు తమకు తెలియదని, ఇప్పుడు ఆధునాతన మిషన్ల ద్వారా ఓటు వేయడం వల్ల మనం ఏ గుర్తుకు ఓటు వేశామో వెంటనే డిస్ప్లే ద్వారా తెలుస్తుందని, అలాగే ప్రింట్ కూడా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్.ఐ గోవిందస్వామి, వీఆర్వోలు శంకర్, క్రిష్ణయ్య,చిరంజీవి, బీఎల్వోలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు

## హోటల్స్, చికెన్ సెంటర్లు తనిఖీ

విశాలాంధ్ర - చౌడేపల్లి : మండల కేంద్రమైన చౌడేపల్లి లో హోటల్లు చికెన్ సెంటర్లు బేకరీ కేంద్రాలను పంచాయతీ ఆరోగ్య సిబ్బంది తనిఖీలు నిర్వహించారు హోటళ్ల నందు తినుబండారాలు తయారు చేసే వ్యవహారంలో ప్లాస్టిక్ కవర్లు ఉపయోగించరాదని యజమానులకు సూచించారు అదేవిధంగా హోటల్లు చికెన్ సెంటర్లు బేకరీ కేంద్రాలు టీ హోటల్లో వద్ద పారిశుధ్యాన్ని తప్పకుండా పాటించాలని కోరారు ప్రజారోగ్య పరిరక్షణలో ఎవరైనా చట్టాలను నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన శిక్షలు ఉంటా యని హెచ్చరించారు పలు హోటలలో పారిశుధ్య లోపం ఉన్నం దున వారికి త్వరలో నోటీసులు ఇస్తామన్నారు. స్థానిక ఆరో గ్య కేంద్ర వైద్యాధికారిని పూజ పంచాయతీ కార్యదర్శి సుధాకర్ సూప ర్వైజర్ బహుదిన్ ఏఎన్ఎం లత, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## తపాలా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - పులిచెర్ల- కల్లూరు:- కేంద్ర ప్రభుత్వం తపాలా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని పులిచెర్ల మండల తపాలా ఉద్యోగుల సంఘం నాయకులు రాధాకృష్ణ అయ్యర్, సుదర్శన్ రావు, మహబూబ్ బాషా అన్నారు. తపాలా ఉద్యోగుల సంఘం పిలుపుమేరకు మంగళవారం తపాలా ఉద్యోగులు సమ్మె చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర నాయుడు,ఇర్షాద్, అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు పాల్గొన్నారు.

## నాదెండ్ల మనోహర్ అక్రమ అరెస్ట్ దారుణం

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: నగరి నియోజకవర్గ నాయకులు మహేష్ మెరుపుల మాట్లాడుతూ,విశాఖపట్నంలో టైకూన్ జంక్షన్ మూసి వేయడం వలన ప్రజలు చాలా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాటిని వెంటనే తెరిపించిన ఉద్దేశంతో శాంతియుత నిరసన కార్యక్రమానికి బయలుదేరుతున్నటువంటి మా పిఎసి చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ అక్రమ అరెస్టు చేశారు. దాన్ని నగరి నియోజకవర్గం జనసేన పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ కటికం నాగార్జున, నగరి మండల అధ్యక్షుడు దేవ ,ప్రధాన కార్యదర్శులు ,కుమార్ , గిరి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ ఆర్ ఎస్ యాప్ రద్దు చేయాలి

### ఏపీ అంగన్వాడి టీచర్, హెల్ప్ ర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు వాడగంగరాజు

విశాలాంధ్ర- గంగాధరనెల్లూరు : ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ను రద్దు చేయాలని ఏపీ అంగన్వాడి టీచర్ హెల్ప్ ర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు వాడ గంగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను పరిష్కారం చేయకపోవడంతో అనివార్య పరిస్థితుల్లో నేటి నుంచి సమ్మె చేస్తున్నారని వారి సమస్యల పరిష్కారం చేయాలని మంగళవారం ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గంగాధర నెల్లూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ వినతశ్రీ కి సమ్మె నోటీస్ ఇచ్చి సమ్మెను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వాడ గంగరాజు, ప్రాజెక్టు నాయకురాలు గోవిందమ్మ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సమ్మెను ఎలా భగ్నం చేయాలని అధికారులతో ఒత్తిడి చేస్తున్నదే తప్ప సమస్యలు ఎలా పరిష్కారం చేద్దామనే ఆలోచనలో లేకపోవడం దుర్మార్గమన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాటివిటీ అమలు చేయాలని కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రకరకాల యాప్ ల పేరుతో అంగన్వాడీలను ఇబ్బందులు గురిచేస్తూ పని భారం పెంచేసి అనారోగ్యానికి గురువుతున్నారన్నారు . మినీ అంగన్వాడీ సెంటర్ లను మెయిన్ సెంట ర్ గా మార్చాలని పోరాటాలు చేసి సాధించుకున్న హెల్పర్లను అర్హులైన వారికి ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా అంగన్వాడీల సమస్యలను పరిష్కారం చేసే దిశగా ఆలోచించాలని లేనిపక్షంలో గత ప్రభుత్వాలకు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసాగుతుందని తెలిపారు.

## సమస్యలు పరిష్కరించే దాకా సమ్మె ఆగదు

విశాలాంధ్ర -నాయుడుపేట : నాయుడుపేట ఐసిడిఎస్ కార్యాలయం బయట మంగళవారం నాయుడుపేట పరిధిలో ఉన్న అంగన్వాడీలు, తమ సమస్యల పరిష్కారం కొరకు సమ్మెకు దిగారు. నాయుడుపేట,పెళ్లకూరు,ఓజిలి మండలాల పరిధిలోఉన్న అంగన్వాడీలు ఈ సమ్మెలో పాల్గొన్నారు. ప్రతిపక్ష నాయకుడు హోదాలో తమ బతుకులను బాగు చేస్తానని, హామీ ఇచ్చిన జగన్ మోహన్ రెడ్డి అధికారంలో వచ్చిన వెంటనే ఆ హామీలు మర్చిపోయారని అన్నారు. తాము దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నామని, తమ జీవన ప్రమాణాలు నానాటికి దిగజారిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కొరకు రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు నిరవధిక సమ్మెకు దిగారు. పెండింగ్ లో ఉన్న సెంటర్ల అద్దెలు,2017 టిఎ బిల్లులు,ఇతర బకాయిలు వెంటనే అమలు చెయ్యాలనికోరారు.వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలి, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరములకు పెంచాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయుడుపేట, పెళ్ళకూరు,ఓజిలి మండలాల అంగన్వాడీలు పాల్గొన్నారు

### ఆర్టీసీ డిపోలోని కాంటాక్ట్ అవుట్సోర్సింగ్

## కార్మిక సమస్యలను పరిష్కరించాలి: సిఐటియుసి

విశాలాంధ్ర పుత్తూరు టౌన్ : పుత్తూరు డిపోలోనే ఆర్టీసీ కాంటాక్ట్ కార్మికులు ఔట్సోర్సింగ్ కార్మిక సమస్యలను పరిష్కరించాలని ఆర్టీసీ డిపో మేనేజర్ సిఐటియుసి ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆర్టీసీ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్క యూనియన్ రాష్ట్ర కన్వీనర్ తులసి రామ్ మరియు పుత్తూరు డిపో గౌరాధ్యక్షులు సిఐటియుజిల్లా కార్యదర్శి ఆర్ వెంకటేష్ మాట్లాడుతూ సర్కులర్ ప్రకారం జీతాలు అమలు చేయాలి, ప్రతి ఆరు నెలలకు ఒకసారి విడుదలయ్యే కాంట్రాక్ట్ కార్మికుల డిఎ పెంపు నోటిఫికేషన్ను నోటీసును బోర్డు ద్వారా కార్మికులకు తెలియజేయాలని, పీఎఫ్ ఈఎస్ఐ మినహాయింపును కార్మికులకు తెలియపరచాలని, కార్మికులకు జీవితంతో కూడిన తొమ్మిది రోజుల సెలవును అమలు చేయాలన్నారు. అద్దె బస్సు టెండర్లతో పేర్కొంటున్న విధంగా సిబ్బందికి ఈఎస్ఐ, పిఎఫ్ అండ్ డి డి ఎల్ కృప చేయాలని, ఈ ఎస్ ఐ ను కార్మికులు ఉపయోగించే విధంగా అమలు చేయాలని, ప్రతినెల ఐదో తేదీ లోపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

## నారాయణవనంలో అంగన్వాడి వర్కర్స్ నిరవధిక దీక్ష

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: నారాయణ వనం మండలం కేంద్రములోని పిచ్చాటూరు ఐసిడిఎస్ ప్రాజెక్టుకు సంబంధించిన నాలుగు మండలాల అంగ న్వాడి వర్కర్స్ సిఐటియు వారి ఆధ్వ ర్యంలో పిచ్చాటూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఎదుట తమ డిమాండ్లను పరిష్కరించే వరకు నిరవధిక దీక్ష చేపడు తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ ఇంద్రాణి,కృష్ణవేణి, కళ్యాణి,ప్రమీల,పద్మావతి, విజయ,సుభాషిని, నాగభూషణం,రాజేశ్వరి, సిఐటియు నాయకులు జనార్ధన్, రామచంద్రారెడ్డి, మురుగేషన్,మునిరాజ్ పాల్గొన్నారు.

## అమ్మవారి సేవలో ధర్మకర్తల మండలి సభ్యులు

విశాలాంధ్ర - చౌడేపల్లి : మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మ ను దర్శించుకుని ఆలయ అభివృద్ధి కోసం తన వంతు సహాయంగా కర్ణాటకకు చెందిన భక్తులకు బోయకొండ లో జరుగుతున్న ఉచిత అన్నదానం గురించి వివరించారు. విరాళాలు అందజేయాలని తన తోటి స్నేహితులకు పారిశ్రామికవేత్తలకు ఆయన తెలిపారు. ప్రతి శుక్రవారం కర్ణాటక ఆంధ్ర తమిళనాడు రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు ఉచిత అన్నదాన సౌకర్యాన్ని ఆలయ చంద్రమౌళి ఆదేశాల మేరకు ధర్మకర్తల మండలి సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఆయన తెలిపారు. అమావాస్య రోజు కూడా అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది ఎల్ రెడ్డి వీర కుమార్ సురేందర్ రెడ్డి కృష్ణారెడ్డి మోహన్ రెడ్డి రామనాథం సుధాకర్ రెడ్డి ప్రకాష్ అర్చకులు గంగిరెడ్డి సుధాకర్ కృష్ణప్ప దాము రాజన్న పాల్గొన్నారు.

## విజయం బిజినెస్ స్కూలుకు జాతీయ గుర్తింపు

విశాలాంధ్ర- చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలోని సుందరరాజపురంలో ఉన్న విజయం బిజినెస్ స్కూలుకు జాతీయ స్థాయి గుర్తింపు లభించినట్లు విద్యాసంస్థల అధినేత తేజోమూర్తి ఒక ప్రకటన తెలిపారు. బిజినెస్ స్కూల్ ప్రారంభించిన మూడు సంవత్సరాల్లోనే జాతీయ స్థాయి గుర్తింపు లభించడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యతమైన విద్యను అందిస్తూ ఎంబీఏ విద్యార్థులకు ప్రపంచ స్థాయి బోధనలు చేస్తూ అకాడమిక్ ఫలితాలు ప్లేస్ మెంట్ల లో మంచి ప్రతిభను కనబరిచినందుకు ఈ గుర్తింపు లభించినట్లు పేర్కొన్నారు. ఈ గుర్తింపు రావడానికి ప్రిన్సిపాల్ జయంత్ ఎంబీఏ అధ్యాపకులు కృషి ఎంతో ఉందని తెలిపారు.

## గ్రీన్ అంబాసిడర్లకు పెండింగ్ జీతాలు చెల్లించాలి

### డిపిఓ కార్యాలయం ఎదుట ధర్నా

విశాలాంధ్ర -చిత్తూరు: గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్లకు 15 నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని వెంటనే గ్రీన్ అంబాసిడర్లకు పెండింగ్ జీతాలు చెల్లించాలని ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గ్రీన్ అంబాసిడర్ల యూనియన్ కార్యదర్శి సురేంద్రనాథ్ డిమాండ్ చేశారు . మంగళవారం గ్రీన్ అంబాసిడర్ల పెండింగ్ జీతాలు ఇవ్వాలని చిత్తూరు డిపిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు అనంతరం సీనియర్ అసిస్టెంట్ పురుషోత్తం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సురేంద్రనాథ్ మాట్లాడుతూ పంచాయతీలో మురికి కాలువలు వీధులు శుభ్రం చేస్తూ ప్రజలకు అంటు వ్యాధులు రాకుండా ప్రజలకు ప్రజలకు సేవ చేస్తున్న గ్రీన్ అంబాసిడర్ల కు 10 నుండి 16 నెలల వరకు జీతాలు పెండింగ్ ఉన్నాయని ప్రభుత్వం గానీ అధికారులు కానీ పట్టించుకోకపోవడం చాలా దారుణం అన్నారు . గుర్తింపు కార్డులు ఇవ్వాలని అడిగినప్పటికీ ఎంపీడీవోలు నిర్లక్ష్యంగా సమాధానాలు చెప్తున్నారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు .కార్మికు లు అంటే అంత నిర్లక్ష్యమా అని ప్రశ్నించారు ముఖ్యమంత్రి గ్రీన్ అంబాసిడర్లకు జీతాలు 10000 వేల రూపాయలు కు పెంచుతానని 610 జీవో ఇచ్చినప్పటికీ అమలు కాలేదు అన్నారు. కరోనాకాలంలో భయపడకుండా ప్రజలకు సేవలు చేశారని. వారికి సన్మానాలు చేశారు. కానీ జీతాలు ఇవ్వలేదని సురేంద్రనాథ్ ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జయచంద్ర మునిరత్నం సంజీవి వెంకటరత్నం గోవిందయ్య సుబ్రహ్మణ్యం రెడ్డమ్మ అమృత పునీత బాబు తదితరులు కార్మికులు పాల్గొన్నారు.

## సుబ్రమణ్య స్వామి దేవస్థానం ఈవోగా యువరాణి

విశాలాంధ్ర - పాకాల : పాకాల పట్టణ సమీపంలోని ఊట్ల వారి పల్లి వల్లి సమేత సుబ్రమణ్య స్వామి దేవస్థానం కార్యనిర్వహణా ధికారిగా యువరాణి మంగళవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈమె స్వస్థలం రేణిగుంట. ఏపీపీఎస్సీ పరీక్షల ద్వారా ఉద్యోగ అర్హత సాధించిన ఆమెకు మొదటిగా పాకాల సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారిగా పోస్టింగ్ దక్కింది. మంగళవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆమె ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఆలయ కమిటీ చైర్మన్ మహా సముద్రం పట్టాభి రెడ్డి సభ్యులు రేవతి, మాధవిలు ఆమెకు అభినందనలు తెలియజేశారు.

## ఆడుదాం ఆంధ్ర క్రికెట్ల పంపిణీ

విశాలాంధ్ర - పెద్దపంజాణి : మండలంలోని రాజు పల్లి పంచాయతీలో సోమవారం ఆడుదాం ఆంధ్ర క్రీడల కిట్లను స్థానిక సర్పంచ్ పూల శంకర్ రెడ్డి వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి స్థానిక ఎంపీటీసీ కృష్ణప్ప విద్యార్థులకు పంపిణీ చేశారు వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గ్రామాల్లోని విద్యార్థులు వారి ప్రతిభ ను గుర్తించి మట్టిలో మాణిక్యాలు గా గుర్తించి వారిని జాతీయస్థాయిలో తీసుకురావడానికి ముఖ్యమంత్రి కలలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యల సాధనకై సమ్మెలో అంగన్వాడీలు

విశాలాంధ్ర - వి. కోట: కనీస కోర్కెలు సమస్యలు సాధనకై ఈ నెల ఎనిమిదో తేది నుండి నిరవధిక సమ్మె చేపట్టిన అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మిని వర్కర్లు మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా జాతీయ రహదారిపై ఏఐటియుసి, సిఐటియు, ఐద్వా లతో కలసి సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కనీస వేతనాలు రూ, 26 లుగా తెలంగాణ రాష్ట్రం కన్నా అదనంగా ఇవ్వాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటి అమలు చేయాలని కోరారు. సుమారు పది డిమాండ్ ల పరిష్కారం కోసం రోడ్డు పై బైఠాయించారు. కార్యక్రమంలో ఏఐటియుసి డివిజన్ కార్యదర్శి ఎం. సుబ్రమణ్యం, ప్రాజెక్టు ప్రెసిడెంట్ సుజాత, ప్రాజెక్టు సెక్రటరీ డి. జ్యోతి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గోవిందప్ప, ప్రాజెక్టు అధ్యక్షురాలు శ్యామల, కార్యదర్శి అనిత, ఐద్వా జిల్లా కన్వీనర్ భువనేశ్వరి, మండల కార్యదర్శి జీవిత, తో పాటు సుమారు 200 మంది పాల్గొన్నారు.

## గణనీయంగా పెరుగుతున్న భక్తుల రద్దీ : ఈవో

విశాలాంధ్ర - చౌడేపల్లి : ప్రముఖ శక్తిక్షేత్రంగా విరాజిల్లుతున్న బోయకొండకు యాత్రికుల సంఖ్య రోజుకి పెరుగుతోందని ఈవో చంద్రమౌళి అన్నారు మంగళవారం బోయకొండపై ఆయన పరిపాలనా భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపీ పెదిరెడ్డి మిధున్ రెడ్డిల ఆధ్వర్యంలో జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి సూచనల మేరకు బోయకొండ ఆలయం అభివృద్ధి చెందుతుందన్నారు శనివారం మినహా అన్ని రోజులు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లిస్తున్నారని ఆయన పేర్కొన్నారు దినంతటికీ బోయకొండపై జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు యాత్రికులకు సమకూరుతున్న సౌకర్యాలే కారణమన్నారు అనంతరం ఆలయంలో కొండ కింద జరుగుతున్న పలు కార్యక్రమాల గురించి వివరించారు జరగబోయే కార్యక్రమాల గురించి ఆయన తెలిపారు ధర్మకర్తల మండలి సభ్యుడు పవన్ రాయల్ ఆలయ అధికార అర్చక సిబ్బంది హాజరయ్యారు.

## కాంగ్రెస్ తోనే అన్ని వర్గాలకు సంక్షేమం

విశాలాంధ్ర-కోట: కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతాయని మాజీ కేంద్రమంత్రి చింతామోహన్ పేర్కొన్నారు.కోట పట్టణంలో మంగళవారం పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని,మిచౌంగ్ తుఫాను ప్రభావంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని వారిని ఆదుకోవటంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పాలనతోనే సాధ్యమవుతుందని అన్నారు.మార్పు కావాలంటే కాంగ్రెస్ రావాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి చంద్రశేఖర్ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనుమానిత మలేరియా కేసును పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర - పలమనేరు : పలమనేరు మండలం కేటల్ ఫారం రాజీవ్ నగర్ నందు అనుమానిత మలేరియా కేసును జిల్లా మలేరియా అధికారి శ్రీనివాసులు సందర్శించడం జరిగిందన్నారు.వారికి మలేరియా వ్యాధి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఇందులో భాగంగా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా దోమతెరలు వాడాలని దోమ లార్వాలను నాశనం చేయాలని ప్రతి ఒక్కరూ ఇంటిలోపల బయట నీరు నిల్వ ఉండకుండా చూడాలని ప్రతి వారము ఫ్రైడే డ్రై డే పాటించాలని సూచించడం జరిగిందన్నారు. అనంతరం కొలమాసనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి ల్యాబ్ లోని రికార్డులను పరిశీలించడం జరిగింది.ఫీల్డ్ స్టాఫ్ తప్పనిసరిగా ఆరోజు తీసిన రక్త పూతలను ఆరోజు లేబరేటరీ పంపించాలని సూచించడం జరిగింది. ల్యాబ్ టెక్నీషియన్ కు తప్పనిసరిగా ఆరోజే స్టీన్ చేయాలని వాటి ఫలితాలను ఆరోజే డిక్లేర్ చేయాలని సూచించారు.ఇందులో ఎటువంటి అలసత్వము వహించిన చర్యలు తీసుకొని స్టాఫ్ కి సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి జయశంకర్ ఆరోగ్య సిబ్బంది మధు, పవిత్ర, అనూష, ఆశ ఆదిలక్ష్మి, పాల్గొన్నారు.

## అంతర్జాతీయ విమానాశ్రయం అభివృద్ధికి కృషి చేస్తాం

: పన్నీరుకాల్వ శ్రీధర్ రెడ్డి

విశాలాంధ్ర - రేణిగుంట : అంతర్జాతీయ విమానాశ్రయం అభివృద్ధికి కృషి చేస్తానని రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు పన్నీరుకాల్వ శ్రీధర్ రెడ్డి తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి నివాసంలో మంగళవారం పన్నీరుకాల్వ శ్రీధర్ రెడ్డి ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు ఎన్నికయిన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ వైకాపా కోసం కష్టపడే వారికి తగిన గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే మరోసారి నిరూపించారని ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే తన మీద నమ్మకంతో విమానాశ్రయం సలహా మండలి సభ్యులుగా నియమించారని ఆయన సూచనలతో విమానాశ్రయం అభివృద్ధికి పాటుపడతానన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యేని భారీ మెజార్టీ గెలుపు కోసం పాటుపడతున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుబ్రహ్మణ్యం రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, తూకివాకం ఎంపిటిసి ఆనందరావు, హేమభూషణ్ రెడ్డి, స్టార్ కృష్ణ, వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానంపై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర - రామకుప్పం : త్వరలో రానున్న సార్వత్రిక ఎన్నికలకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సమాయత్త మౌతున్న మండల అధికారులు ఇందులో భాగంగా మంగళవారం తహసీల్దార్ మురళి ఆధ్వర్యంలో ప్రజలకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు ఆయన మాట్లాడుతూ ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కు వినియోగించుకోవాలని తాము ఎవరికీ ఓటు వేయాలి అభ్యర్థి పేరు మరియు తనకు కేటాయించిన గుర్తు ఉంటుందని ఎవరికి ఓటు వేశామని ప్రింట్ ద్వారా తెలుస్తోందని ప్రజలకు వివరించారు కార్యక్రమంలో బీఎల్వో లు వీఆర్వో లు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## తుఫాను బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం వైఫల్యం

### తిరుపతి మాజీ ఎంపీ చింతామోహన్ ఆరోపణ

విశాలాంధ్ర- సత్యవేడు: తుఫాను బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వ వైఫల్యం చెందినట్లు తిరుపతి మాజీ ఎంపీ చింతామోహన్ ఆరోపించారు. మంగళవారం సత్యవేడు ఆర్టీసీ బస్టాండ్ వద్ద మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చింతామోహన్ మాట్లాడుతూ మిచేంగ్ తుఫాన్ దాటికి ప్రజాజీవన అతలాకుతలమైతే సీఎం జగన్ తాడేపల్లి ప్యాలెస్లో కదలకుండా కూర్చున్నారని విమర్శించారు.తమిళనాడు సీఎం స్టాలిన్ తుఫాను బాధితులను ఆదుకోవడంలో యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు.ఇక్కడ ప్రజలను ఎమ్మెల్యేలు గానీ మంత్రులు గాని పలకరించిన పాపాన పోలేదని దయబట్టారు.ఇప్పటివరకు తుఫాను బాధితులకు ఒక పైసా కూడా విదల్చలేదన్నారు.కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి ఒక్కరిని ఆదుకున్నామని గుర్తు చేశారు. విశాఖలో మూసివేసిన ఎల్జి పాలిమర్స్ విషవాయు కంపెనీ శ్రీసిటీలో ఏర్పాటు చేయాలనుకోవడం ప్రమాదం పొంచి ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ విషయంలో శ్రీసిటీ యాజమాన్యం ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్ణయం తీసుకోవాలన్నారు.

## కళా ఉత్సవ్ పోటీల్లో జిల్లా స్థాయి విజేతలు వీరే

విశాలాంధ్ర - కార్వేటినగరం: జిల్లా విద్యాశిక్షణ సంస్థ(డైట్) లో జరిగిన జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారిని కళాశాల ప్రిన్సిపాల్(తిరుపతి డీఈవో) డాక్టర్ శేఖర్ మంగళవారం వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎన్.గోపిక(జడ్పీహెచ్ఎస్ బాలికలు పుత్తూరు) బాలికల నాట్యం,కే.ఉపేష్(జడ్పీహెచ్ఎస్, పచ్చికాపల్లం) జానపద జానపద నృత్యం బాలురు,ఎస్.మేఘన(జడ్పీహెచ్ఎస్ బాలికలు పుత్తూరు) ద్విమితీయ బాలికలు, పీ.జ్యోతీష్ (ఏపీ మోడల్ స్కూల్ కమ్మనపల్లి) త్రిమితీయ చిత్రణ బాలురు,ఎన్.జస్వంత్(జడ్పీహెచ్ఎస్. పిళ్లారిపట్టు) త్రిమితీయ చిత్రణ చిత్రణ బాలురు,జీ.పావని(ఏపీమోడల్ పాఠశాల కమ్మనపల్లి) త్రిమితీయ చిత్రణ బాలికలు. బీ. హేమలత (ఏపీమోడల్ పాఠశాల కమ్మనపల్లి) ఏకపాత్రాభినయం బాలికలు, ఏ.చరణ్ తేజ(జడ్పీహెచ్ఎస్ పచ్చికాపల్లం) ఏకపాత్రాభినయం బాలురు, వీ. లోహిత కిరణ్మయి (ప్రీడీ పై స్కూల్ తిరుచానూరు) గాత్ర సంగీతం సాంప్రదాయం బాలికలు, ఏ.మౌనిష జడ్పీహెచ్ఎస్ పిళ్లారిపట్టు)గాత్ర సంగీతం జానపదం బాలికలు, సీ.జీవన చంద్ర (జడ్పీహెచ్ఎస్ పచ్చికాపల్లం) గాత్ర సంగీతం జానపదం బాలురు, సీ. మాధురి (ప్రభుత్వ బాలికల హెచ్ఎస్ తిరుపతి) వాద్య సంగీతం, మెలోడీ బాలికలు, ఎం.దనుష్కోటి (జడ్పీహెచ్ఎస్ పిళ్లారిపట్టు) వాద్య సంగీత, మెలోడీ బాలురు, కే.యశ్రీ(వేదవ్యాస విద్యానికేతన్ పుత్తూరు) నాట్యం సాంప్రదాయం బాలికలు, జిల్లా స్థాయిలో ఎంపికైన వీరు ఈ నెల 14 15 తేదీలలో విజయవాడలోని మురళీ రిసార్ట్.. నిడమనూరు, పోరంకి వద్ద హాజరు కావాలన్నారు. రాష్ట్ర పోటీలలో ఎంపికైన వారికి జనవరిలో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

## ప్రతి ఇంటికి భవిష్యత్తు గ్యారెంటీ: పొన్నా యుగందర్

విశాలాంధ్ర- వెదురుకుప్పం: ప్రతి ఇంటికి భవిష్యత్తు గ్యారెంటీ లక్ష్యంగా టిడిపి,జనసేన పనిచేస్తాయని జీడి నెల్లూరు నియోజకవర్గ జనసేన బాధ్యులు పొన్నా యుగందర్ అన్నారు.మంగళవారం మండలంలోని,కురివి కుప్పం పంచాయతీ, అడపాల బైలు, పాత గుంట పంచాయితీ బందరులపల్లి గ్రామాల్లో జనం కోసం జనసేన భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ యుగంధర్ పొన్న సతీమణి స్రవంతి రెడ్డి పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచారు. ఈ సందర్భంగా స్రవంతి రెడ్డి మాట్లాడుతూ జనసేన తెలుగుదేశం పార్టీ సారధ్యంలో ప్రతి ఇంటికి భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని, ఇప్పుడున్న పథకాల కంటే మేలైన సంక్షేమ పథకాలు అమలు చేసి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో మిగతా ఐదు మండలాలతో పాటు వెదురుకుప్పం మండలాన్ని తల మానికంగా చేస్తామని, నిరుపేదలు, మధ్యతరగతి ప్రజలు, అగ్రవర్ణాల్లో ఉన్న పేదలు, బడుగు బలహీనవర్గాలు, ముస్లిం క్రిస్టియన్ మైనారిటీ ప్రజలకి అన్ని విధాలుగా, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా పవన్ కళ్యాణ్ చంద్రబాబులు దోహదపడతారని, వారి అండదండలు ఎప్పుడు ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో గతంలో ఎన్నో పోరాటాలు చేసి, నిరసన కార్యక్రమాలు చేసి, ఆమరణ నిరాహార దీక్ష చేసి బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన, అహర్నిశలు ప్రజల కోసమే పరితపిస్తున్న ప్రజా నాయకుడు, ప్రజల కష్టాన్ని అవగతం చేసుకున్న ఆశ్చర్యమైన ఆలోచన శక్తి కలిగిన నాయకుడు డాక్టర్ యుగంధర్ పొన్న, జన సైనికులు, జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు అందరం మీకు అందుబాటులో ఉంటామని, మీ అభివృద్ధి కోసమే మా జీవితాల్ని త్యాగం చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వెదురుకుప్పం మండల అధ్యక్షులు పురుషోత్తం, ఉపాధ్యక్షులు మునిరత్నం శెట్టి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ యతీశ్వర్ రెడ్డి, వెదురుకుప్పం మండల యువజన అధ్యక్షులు సతీష్, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి వెంకటేష్, జనసేన సీనియర్ నాయకులు నాదముని, రుద్రయ్య, జనసైనికులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి ప్రధాన లక్ష్యం

## 3.95 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ భవనాలు : పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర -సదుం :సదుం మండలంలో పర్యటించిన రాష్ట్ర విద్యుత్, అటవీ, శాస్త్ర,సాంకేతిక భూగర్భ గనుల శాఖ మంత్రి డా. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూరూ.3.95 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ భవనాలు, పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి పుంగ నూరు నియోజకవర్గ అభివృద్దే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం నియోజకవర్గ అభివృద్దే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని రాష్ట్ర విద్యుత్, అటవీ, శాస్త్ర సాంకేతిక భూగర్భ గనుల శాఖ మంత్రి డా. పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి తెలిపారు. సదుం మండలంలోని 31 గ్రామాలలో మంత్రి పర్యటించారు. ఈ సంద ర్భంగా మండలంలో రూ.3.95 కోట్లతో నిర్మించిన రైతు భరోసా కేం ద్రాలు, గ్రామ సచివాలయ భవనాలు, వెల్నెస్ సెంటర్ లు, అంగన్వాడీ భవనాలు, ఆర్ ఓ ప్లాంట్ లను మంత్రి ప్రారంభించారు. యర్రా తివారి పల్లి, మొరవపల్లి, దొడ్డివారి పల్లి లలో (ఒక్కొక్కటి రూ.21.80 లక్షలతో) 3 రైతు భరోసా కేంద్రాలను,జోగివారి పల్లి, గొంగి వారి పల్లి, రెడ్డి వారి పల్లి లలో(ఒక్కొక్కటి రూ.43.60 లక్షలతో) 3 గ్రామ సచివాలయ భవనాలను యర్రాతివారి పల్లి, మొరవపల్లి, పోట్లేంవారిపల్లి, రెడ్డివారి పల్లి లలో(ఒక్కొక్కటి రూ. 20.80 లక్షలతో) గల 4 వెల్నెస్ సెంటర్ లు గొంగి వారి పల్లి, గుట్ట మీద రూ.8.50 లక్షలతో అంగన్వాడీ భవనాల ను, బట్టువారి పల్లి, బయ్యారెడ్డి గారి పల్లి, బూరగమంద, చీకల చేను, జోగి వారి పల్లి, చేగూరు వారి పల్లి, నడిగడ్డ, సదుం పి ఏ సి ఎస్, పోట్లేం వారిపల్లి, తిమ్మానాయని పల్లి, కలకట వారిపల్లి చెరువు, కలకట వారిపల్లి, రెడ్డివారి పల్లి, చింతపర్తి వారి పల్లె, గాండ్ల పల్లి, పాలమంద, గుట్ట మీద, ఊటుపల్లి వద్ద(ఒక్కొక్కటి రూ.5 లక్షలతో ) ఆర్ ఓ ప్లాంట్ లను మంత్రి ప్రారంభించారు.మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్దే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, రూ. 24 కోట్లతో చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించామని, పుంగనూరు నియోజకవర్గంలో 30 సంవత్సరాల అభివృద్ధి 5 సంవత్సరాల్లో చేసి చూపించామని అన్నారు. అన్ని గ్రామాలకు రోడ్లు వేశామని, ప్రతి గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మిస్తున్నామని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి దిశగా నియోజకవర్గాన్ని ముందుకు తీసుకెళ్తామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో తోడ్పడిన ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్ కుమార రాజా, జెడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి, డిపిఓ లక్ష్మి, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ ఈ విజయ్ కుమార్, బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీదేవి, పి ఆర్ డి ఈ చంద్రశేఖర్ రెడ్డి,సదుం మండల ఎం పి పి యల్లప్ప, జెడ్ పి టి సి టి. సోమశేఖర్ రెడ్డి, తహశీల్దార్ వి. చంద్రశేఖర్, ఎం పి డి ఓ వరప్రసాద్, నాయకులు పెద్దిరెడ్డి, జింకా చలపతి ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలి

- తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

విశాలాంధ్ర - తిరుమల : రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలని తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని ప్రార్థించినట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. మంగళవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శిం చుకున్న ఆయన ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిన డిసెంబర్ 28న మరిన్ని సంక్షేమ పథకాలను ప్రారంభిస్తామని పేర్కొన్నారు. రైతు భరోసాను అమలు చేయడానికి త్వరలోనే విధివిధానాలను ఖరారు చేస్తామన్నారు. అంతకు ముందు శ్రీవారి దర్శనార్థం ఆలయం వద్దకు చేరుకున్న ఆయనకు టీటీడీ ఈవో ఏవి ధర్మారెడ్డి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయక మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలకగా, ఈవో తీర్థప్రసాదాలను అందజేసి, టీటీడీ ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను అందజేశారు.

# నేషనల్ తైక్వాండో పోటీలలో అక్షర హైస్కూల్ స్టూడెంట్స్

విశాలాంధ్ర - తిరుపతి : తొమ్మిదో తారీకు జరిగిన అండర్ జూనియర్స్ ఓపెన్ నేషనల్ తైక్వాండో పోటీలలో పాల్గొన్న తిరుపతి నవపేట్ అక్షర హై స్కూల్ కి చెందిన స్టూడెంట్స్ అక్కడ జరిగిన నేషనల్ తైక్వాండో పోటీలలో వారి ప్రతిబిన కనబరిచి గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది సాధించిన వారికి వివరాలు మనో తేజ్ 6 క్లాస్ తైక్వాండలో పోటీలలో గోల్డ్ మెడల్ పుంసే పోటీలలో బ్రాంజ్ మెడల్ సాధించడం జరిగిందిబి విష్ణు తేజ్ 4 క్లాస్ తైక్వాండలో పోటీలలో గోల్డ్ మెడల్ పుంసే పోటీలలో సిల్వర్ మెడల్ సాధించడం జరిగింది.అద్భుత మైన శిక్షణ పొంది గోల్డ్ మెడల్ సాధించినందుకు స్కూల్ ప్రిన్సిపాల్ అయిన పగడాల లోకేష్ గారు పిల్లలు ఇద్దరిని ప్రోత్సహించడం జరిగినది చదువుతోపాటు ఇలాంటి క్రమ శిక్షణ గల శిక్షణ పొందుతూ మరిన్ని పతకాలను సాధించాలని ఆయన పిల్లలకి తెలిపారు. తైక్వాండో మాస్టర్ గోపీ నాయుడు వీరి కి శిక్షణ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

# తుఫాను బాధిత రైతులను ఆదుకోండి

- కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మిచౌంగ్ తుఫాను బాధిత రైతులను ఆదుకోవాలని కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి డిమాండు చేశారు. తుఫాను ప్రభావంతో శ్రీకాళహస్తి మండలం వేడాం సమీపంలో తెగిపోయిన బ్రాహ్మణ చెరువు కట్టను మంగళవారం ఆమె తెలుగుదేశం పార్టీ నేతలతో కలసి పరిశీలించారు. బాధిత రైతులను పరామర్శించి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పనబాక లక్ష్మి మాట్లాడుతూ.. నాలుగేళ్లుగా సరైన వర్షాలు లేక, పంటలకు గిట్టుబాటు ధర లభించిక నష్టపోయిన రైతులను మిచౌంగ్ తుఫాన్ నిండా ముంచిందన్నారు. టీడీపీ హయాంలో చంద్రబాబునాయుడు వ్యవసాయరంగానికి ఎంతో చేదోడు, వాదోడుగా నిలిచారన్నారు. ఉచితంగా విత్తనాలను పంపిణీ చేశారని ఆమె గుర్తుచేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక వ్యవసాయరంగాన్ని నట్టేట ముంచిందని పనబాక లక్ష్మి దుయ్యబట్టారు. బ్రాహ్మణచెరువు తుఫాను కారణంగా కట్ట తెగిపోవడంతో 160 ఎకరాల వరి పంట కొట్టుకు పోయిందన్నారు. ఈ కారణంగా ఆయకట్టు రైతులు పూర్తిగా నష్ట పోయారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు రూ.లక్ష వంతున పరిహారం చెల్లించాలని ఆమె డిమాండు చేశారు. తుఫానుతో నష్టపోయిన ప్రజలను ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఒక గంట వ్యవధిలో సుడి గాలి పర్యటన చేసి వరద నష్టాన్ని అంచనా వేసిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి అమోఘమైన తెలివిని మెచ్చుకోలేకపో తున్నామన్నారు. ఉల్లికి, వెల్లుల్లికి తేడా తెలియని ముఖ్యమంత్రి మనకు ఉండడంతో నేడు ఇలాంటి ప్రకృతి బీభత్సాలు జరుగుతున్నాయని ఆమె దుయ్యబట్టారు. కళ్లెదుట పంటనష్టం కన్పిస్తున్నా జగన్‌రెడ్డి స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. తుఫాను ప్రభావంతో నష్టపోయిన ప్రజలకు ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించలేదన్నారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి తుఫాను బాధితులకు వెంటనే పరిహారం చెల్లించాలని పనబాక లక్ష్మి కోరారు. ఈ-క్రాప్‌తో సంబ ంధం లేకుండా పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో తిరుపతిజిల్లా తెలుగురైతు విభాగం అధ్యక్షులు గోపీనాథ్ రెడ్డి, తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహయాదవ్, దశరథ చారి, చెంచయ్యనాయుడు, సత్రవాడ ప్రవీణ్, రెడ్డివారి గుర్వారెడ్డి, కామేష్ యాదవ్, ప్రకాష్ నాయుడు, ఎంఎస్ రెడ్డి, నెమ ళ్లూరు బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# పేదలందరికీ న్యాయం చేస్తాం

---- అక్రమ పట్టాలపై మళ్లీ విచారణ జరిపిస్తాం ----

విశాలాంధ్ర - పలమనేరు : తెలుగుదేశం పార్టీ అధికారంలోకొస్తే ప్రభుత్వ పథకాలకు అర్హులైన పేదలందరికీ తప్పక న్యాయం చేస్తామని మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు మున్సిపల్ పరిధిలోని బెర్రకోట కాలనీ గంటావూరు (పార్ట్ ) అగరబత్తి కాలనీ మరియు గొబ్బిళ్ళ కోటూరు గ్రామాలలో ఇంటింటికి తెలుగుదేశం బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఆయన పర్యటిం చారు.ఈ సందర్భంగా గంటాఊరు కాలనీలో పలువురు లబ్దిదారులు తాము అర్హులైనప్పటికీ పింఛన్లు ఇంటి స్థలాలు లేవని అధికారులకు ఎన్ని అర్జీలు పెట్టినా న్యాయం జరగలేదని వాపోయారు. స్థానికంగా ఉన్న అధికార పార్టీ నాయకులు ప్రతి పనికి లక్షల్లో డబ్బులు వసూలు చేస్తు ఇష్టానుసారం ఇళ్ల స్థలాలు అమ్ముకుంటున్నారని ఆయనకు తెలియజేశారు. మరికొంత మంది తమకు పట్టాలు అందించి స్థలాలు చూపకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అధికారులు నాయకుల చుట్టూ తిరగలేక విసిపోయామన్నారు.ఇక ఓ లబ్దిదారుడు తనకు వస్తున్న పింఛన్ ను తొలగించారని ఈ విషయమై నాయకులను అధికారులను ప్రశ్నించిన పాపానికి అధిక మొత్తంలో హౌస్ టాక్స్ వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటన్నింటిపై స్పందించిన ఆయన మాట్లాడుతూ... అర్హులైన ప్రతి లబ్దిదారులకు భవిష్యత్తులో న్యాయం చేసేందుకు కృషి చేస్తామన్నారు. భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ అధికారంలోకొచ్చిన వెంటనే గంటాఊరు కాలనీలో ఇంటి పట్టాల విషయమై పూర్తిస్థాయి విచారణ జరిపిస్తామని అనర్హులైన వారు మోసపూరితమైన వారి మాటలు నమ్మి మోసపోవద్దని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంసీ చైర్మన్ రామచంద్ర నాయుడు, నాయకులు ఆర్ బి సి కుట్టి, గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడ్,చాంద్ భాష, ఖాజా,గ్యాస్ నాగరాజు, మదన్,శ్రీధర్, మురళి, అబ్దుల్లా, బాబాజాన్, సుబ్బానాయుడు,సుధాకర్, వెంకటరమణ, చంద్రన్న, చెంగప్ప,వీరప్ప, బాలాజీ, నాదీమ్,మహిళా విభాగం నాయకురాళ్లు శివకుమారి, ప్రమీలలతో పాటు జనసేన నాయకులు పసుపులేటి దిలీప్, అరుణ్ కుమార్, నాగరాజు, శివ, రమేష్, శీనా మరియు గంగవరం, పలమనేరు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పక్కాగా దరఖాస్తుల పరిశీలన

విశాలాంధ్ర -చిత్తూరు : ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమంలో భాగంగా డిసెంబర్ 9వ తేదీ వరకు అందిన దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలనను పక్కాగా, వేగంగా పూర్తి చేయాలని ఈఆర్వో, ఆర్డీవో చిన్నయ్య, ఏఈఆర్వో కమిషనర్ అరుణ చెప్పారు. మంగళవారం సాయంత్రం నగరపాలక కార్యాలయంలో బిఎల్వోలు, సూపర్వైజర్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఆర్ఓ, ఏఈఆర్వోలు మాట్లాడుతూ. డిసెంబర్ 9వ తేదీ వరకు అందిన ఫారం-6, 7, 8 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ప్రతి దరఖాస్తు, దరఖాస్తుతో పాటు జతచేసిన సర్టిఫికెట్లను పరిశీలించి ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం సక్రమంగా ఉన్న వాటిని ఆమోదించి అప్లోడ్ చేయాలన్నారు. సూపర్వైజర్ అధికారులు వారి పరిధిలోని దరఖాస్తు పరిశీలన కార్యక్రమాన్ని తనిఖీ చేయాలన్నారు. బిఎల్వోలు, సూపర్వైజర్ అధికారులు సమన్వయంతో పనిచేయడం ద్వారా తప్పులు లేని తుది ఓటర్ల జాబితాను తయారు చేయాలన్నారు. జీరో డోర్ నెంబర్లు, డబుల్ ఎంట్రీలు తదితర దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించాలని, పొరపాట్లకు తావు లేకుండా చూడాలన్నారు. సమావేశంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, సీఎంఎం గోపి తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణం రెడ్డప్పకి నివాళులు అర్పించిన పులివర్తి నాని

విశాలాంధ్ర - చిన్నగొట్టిగల్లు : చంద్రగిరి నియోజకవర్గం చిన్నగొట్టిగల్లు మండలం భాకరాపేటకు చెందిన కళ్యాణం రెడ్డప్ప మృతి చెందిన విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని, మాజీ జెడ్పిటిసి సభ్యుడు మోహన్ రెడ్డి ,నాయకులతో కలిసి కళ్యాణం రెడ్డప్ప పార్థివదేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.